# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 05 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 శనివారం 28-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్మెంట్‌లో అవినీతి జరిగింది

2లో



రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధం

## ఆరోగ్యంపై ఆందోళన అనవసరం

# రొటీన్ చెకప్‌లో భాగంగా ఆస్పత్రికి వచ్చా

### నేను ఆరోగ్యంగానే ఉన్నా: బొత్స

బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్ అంటూ ప్రచారం

తాను ఆరోగ్యంగా ఉన్నానన్న బొత్స

రొటీన్ చెకప్ కోసం ఆసుపత్రికి వచ్చానని వెల్లడి

తాను ఆరోగ్యంగానే ఉన్నానని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలిలో విపక్ష నేత బొత్స నారాయణ తెలిపారు. తన ఆరోగ్యం గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.



తాను ఆరోగ్యంగానే ఉన్నానని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలిలో విపక్ష నేత బొత్స నారాయణ తెలిపారు. తన ఆరోగ్యం గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రొటీన్ హెల్త్ చెకప్ లో భాగంగానే తాను ఆసుపత్రికి వచ్చానని వెల్లడించారు. మిగతా 2లో

## బంధం బలోపేతం



రెండు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం

త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో భారత ప్రధాని మోదీ భేటీ

కీలక రంగాల్లో కలిసికట్టుగా పని చేయాలని తీర్మానం

భారత్, ఇజ్రాయెల్ మధ్య 17 ఒప్పందాలపై సంతకాలు

జెరూసలేం: భారత్, ఇజ్రాయెల్ దేశాలు కాల పరీక్షకు నిలిచిన తమ అనుబంధాన్ని ప్రత్యేక వ్యూహాత్మక మిగతా 2లో

## సభను అడ్డుకోవడం

# ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

మండలి చైర్మన్ పదవిపై తమకు అపారమైన గౌరవం ఉందన్న మంత్రి అచ్చెన్నాయుడు

తిరుమల లడ్డూ అంశంపై కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధం

ఆరోపణలు కాదు...ఆధారాలతో చర్చకు రండి, ఎన్ని రోజులైనా ప్రభుత్వం రెడీ

సభా గౌరవం కాపాడాలి...అడ్డంకులు వద్దు

వైసీపీ సభ్యుల తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం



ఏపీ శాసన మండలిలో ఇటీవలి పరిణామాలపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. శాసన మండలి చైర్మన్ పదవిపై కూటమి సభ్యులకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేస్తూనే, మిగతా 2లో

## రూ. 329కే కిలో నెయ్యి ఎలా వస్తుంది?



- కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ప్రసాదం తయారీలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలపై బీజేపీ శాసనమండలి పక్ష నేత సోము వీర్రాజు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- ఇంట్లో వాడే నాణ్యమైన నెయ్యి కిలో రూ.2 వేలు పలుకుతోందన్న వీర్రాజు
- తక్కువ ధరకు నాణ్యమైన నెయ్యి రాదని వ్యాఖ్య
- నెయ్యి విషయంలో డ్రామాలు ఆడితే దేవుడు క్షమించడని హెచ్చరిక

కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ప్రసాదం తయారీలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలపై బీజేపీ శాసనమండలి పక్ష నేత మిగతా 2లో

## అన్నదాత సుఖీభవపై

# విమర్శలు తగవు

### ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు

### ఆకస్మిక తనిఖీలకు వెళ్తారా?.. నేనే వెళ్లనా..?

### రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం

### సాగు ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుంది

మార్చి 5న జరగనున్న కుమారుడి వివాహానికి ఆహ్వానించిన భట్టివిక్రమార్క

అంతకుముందు, కనకదుర్గమ్మను దర్శించుకున్న భట్టివిక్రమార్క

ఏపీ అసెంబ్లీ లో వ్యవసాయంపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, తాము ప్రవేశపెట్టిన 'అన్నదాత సుఖీభవ' పథకం పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను సీఎం చంద్రబాబు నాయుడు తిప్పికొట్టారు.


గత వైసీపీ ప్రభుత్వ హయాం లో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, వారి ప్రజా వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు పెరిగాయని ముఖ్యమంత్రి విమర్శించారు.

అప్పట్లో రైతులను పట్టించుకోని వారు ఇప్పుడు విమర్శలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, గత బకాయిలను తీరుస్తూనే అన్నదాతకు అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అత్యాధునిక సాంకేతికతను జోడించబోతున్నట్లు సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు.

రైతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనివల్ల సాగు ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



ముఖ్యంగా రాయలసీమలో హార్టికల్చర్‌ను (ఉద్యానవన సాగు) పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని, దేశంలోనే ఎక్కువ పండ్ల సాగు జరిగే రాష్ట్రంగా ఏపీ రికార్డు సృష్టించిందని సీఎం సభకు గుర్తు చేశారు.

ఏపీ అసెంబ్లీ లో వ్యవసాయంపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, తాము ప్రవేశపెట్టిన 'అన్నదాత సుఖీభవ' పథకం పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను సీఎం చంద్రబాబు నాయుడు తిప్పికొట్టారు.గత వైసీపీ ప్రభుత్వ హయాం లో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, వారి ప్రజా వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు మిగతా 2లో

## చంద్రబాబు శిక్ష అనుభవించే కాలం దగ్గరపడింది



- కుట్రలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు: లక్ష్మీపార్వతి
- దేవుడిపై చంద్రబాబుకు నమ్మకం లేదని విమర్శ
- లడ్డూలో కల్తీ నెయ్యి వెనుక హెరిటేజ్ హస్తం ఉందని ఆరోపణ
- ఎలా ముంచావో అందరికి తెలుసు.. హెరిటేజ్ బాగోతాన్ని బయటపెట్టిన లక్ష్మి పార్వతి

ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు 'కుట్రలకు కేరాఫ్ అడ్రస్' అని ఆమె అభివర్ణించారు. నిస్సిగ్గు రాజకీయాలకు ఆయన కేరాఫ్ అడ్రస్ అని, చేసిన పాపాలకు శిక్ష అనుభవించే కాలం మిగతా 2లో

## పాకిస్థాన్-అఫ్ఘానిస్థాన్‌లు దాడుల్లో వందకు పైగా మృతి!



ఈసారి మృతుల సంఖ్య భారీగా ఉన్నట్లు తెలుస్తోంది.

55 మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టినట్లు తాలిబన్లు ప్రకటించగా, 133 మంది తాలిబన్లను హతమార్చినట్లు పాక్ సైన్యం వెల్లడించింది.

ఈసారి మృతుల సంఖ్య భారీగా ఉన్నట్లు తెలుస్తోంది. 55 మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టినట్లు తాలిబన్లు ప్రకటించగా, 133 మంది తాలిబన్లను హతమార్చినట్లు మిగతా 2లో

## ఇండియాతో బంధం ఎంతో ప్రత్యేకం




ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయోల్ పర్యటన ముగిసింది.

ఆ దేశంలో ఘనంగా అతిథ్యం స్వీకరించడంతో పాటు రెండు దేశాలు కీలకమైన పలు ఒప్పందాలు చేసుకున్నాయి

ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయోల్ పర్యటన ముగిసింది. ఆ దేశంలో ఘనంగా అతిథ్యం స్వీకరించడంతో పాటు రెండు దేశాలు కీలకమైన పలు ఒప్పందాలు చేసుకున్నాయి. మిగతా 2లో

## పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ యుద్ధం.. సీన్‌లోకి ఎంటరైన ఇరాన్



ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రెండు దేశాల మధ్య చర్చలు సులభతరం చేయడానికి, రెండు దేశాల మధ్య అవగాహన మరియు సహకారం పెంపొందించడానికి అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ఎక్స్ పోస్ట్ ద్వారా తెలిపారు.

పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య యుద్ధం మొదలైంది. పాకిస్థాన్ రక్షణ మంత్రి తాలిబన్ దేశంపై యుద్ధాన్ని అధికారికంగా ప్రకటించారు. ఇరు దేశాలు ఒకదానిపై మరొకటి దాడుల పాల్పడుతున్నాయి. మిగతా 2లో

## చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ కన్నుమూతపై వైయస్ జగన్ సంతాపం



- తెలంగాణలో ప్రసిద్ధి చెందిన చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ (90) గారు కన్నుమూయడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ సంతాపం వ్యక్తం చేశారు.
- దశాబ్దాల పాటు చిలుకూరు బాలాజీ స్వామివారి సేవలో అంకితభావంతో పనిచేసిన సౌందర్ రాజన్ గారు భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టిన గొప్ప ఆధ్యాత్మిక వేత్తగా గుర్తింపు పొందారని వైయస్ జగన్ పేర్కొన్నారు. మిగతా 2లో

## వర్సిటీల్లో 'మ్యాన్‌పవర్ ఆడిట్'.. 30 రోజుల్లో

# అక్రమ నియామకాలపై వేటు

### వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 943 రకాల సేవలు: మంత్రి లోకేశ్

### వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చేశారు

### దేవాన్ష్‌ను ఇప్పటినుంచే ట్యూన్ చేస్తున్నా

### వ్యవసాయం తర్వాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడ్డారు

ఏయూను తిరిగి టాప్-10 ర్యాంకుల్లోకి తీసుకురావడమే లక్ష్యం

రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో మ్యాన్‌పవర్ ఆడిట్‌కు ప్రభుత్వం ఆదేశం

30 రోజుల్లో ఆడిట్ పూర్తిచేసి అక్రమ నియామకాలపై చర్యలు తీసుకుంటాం

ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది


గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని (ఏయూ) పూర్తిగా పార్టీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు.

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో జరిగిన అక్రమ నియామకాలపై ప్రత్యేకంగా 'మ్యాన్‌పవర్ ఆడిట్' నిర్వహిస్తామని, 30 రోజుల్లో నివేదిక తెప్పించుకుని అనర్హులపై వేటు వేస్తామని ఆయన స్పష్టం చేశారు.

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖపట్నం ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్.. ఏయూలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై ని చర్యలు తీసుకోవాలని కోరారు.

కాంట్రాక్ట్, రోజువారీ వేతన సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని (ఏయూ) పూర్తిగా పార్టీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో మిగతా 2లో



'మ్యాన్‌పవర్ ఆడిట్' నిర్వహిస్తామని, 30 రోజుల్లో నివేదిక తెప్పించుకుని అనర్హులపై వేటు వేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## శాసనమండలిలో సోము వీర్రాజుగారిపై దాడి - ప్రజాస్వామ్యంపై దాడి



- మాజీ ముఖ్యమంత్రి జగన్ క్షమాపణ చెప్పాలి
- యస్. విష్ణువర్ధన్ రెడ్డి బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు
- ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సాక్షిగా గురువారం జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం.
- ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సాక్షిగా బిజెపి పక్ష నేత, అత్యంత అనుభవజ్ఞులైన రాజకీయ వేత్త సోము వీర్రాజు గారిపై వైసీపీ ఎమ్మెల్సీలు భౌతిక దాడికి ప్రయత్నించడం అత్యంత హేయమైన చర్య. మిగతా 2లో

## పాకిస్థాన్-అఫ్ఘానిస్థాన్‌లు దాడుల్లో వందకు పైగా మృతి!

పాక్ సైన్యం వెల్లడించింది.తమవైపు కేవలం ఇద్దరు మాత్రమే మృతిచెందారని ముగ్గురు గాయపడ్డారని పాక్ తెలిపింది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు.పాకిస్థాన్ మరియు అఫ్గానిస్థాన్ దేశాల మధ్య సరిహద్దు వివాదం ముదిరి పాకాన పడింది. శుక్రవారం తెల్లవారుజామున పాక్ వైమానిక దళాలు అఫ్గాన్ భూభాగంపై దాడులకు దిగడంతో ఇరు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి.తమ గగనతలంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్-16 ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్లు అఫ్గాన్ మీడియా ప్రతినిధులు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. దీనికి సంబంధించి ఒక విమానం మంటల్లో కాలిపోతున్న దృశ్యాలు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అయ్యాయి. నిజనిర్ధారణ : ఈ వీడియోపై జాతీయ మీడియా సంస్థలు పరిశీలన జరపగా, ఇది ఫేక్ వీడియో అని తేలింది. వీడియోలో కనిపిస్తున్న విమాన నమూనాకు, అసలైన ఎఫ్-16 జెట్‌కు ఏమాత్రం పోలిక లేదని రక్షణ నిపుణులు స్పష్టం చేశారు. ఇప్పటివరకు అఫ్గాన్ ప్రభుత్వం కానీ, పాక్ ప్రభుత్వం కానీ అధికారికంగా దీనిని ధృవీకరించలేదు.

## ఇండియాతో బంధం ఎంతో ప్రత్యేకం

ఇదిలా ఉండగా ఆ దేశ ప్రధాన మంత్రి బెంజిమెన్ నెతన్యాహు ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. భారత్‌తో తనకు వ్యక్తిగతంగా ఎంతో కనెక్టివిటీ ఉందని తెలిపారు. తన వైఫ్ సారా నెతన్యాహుని మెదటి సారి కలిసింది ఇండియన్ రెస్టారెంట్‌లోనే అని తెలిపారు.భారత్ -ఇజ్రాయెల్ మైత్రి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ద్వైపాక్షిక సంబంధాల పరంగా కాకుండా వ్యక్తిగతంగాను భారత్ అంటే ఇజ్రాయెల్‌కు ఎంతో అభిమానం. ప్రపంచంలో చాలా దేశాలు యూదులపై దాడులు చేస్తున్న సమయంలో ఇండియా వారికి అండగా నిలిచింది. అందుకు భారత్‌తో ఇజ్రాయిలీలకు ఆత్మీయ అనుబంధం. ఇదిలా ఉండగా ఆ దేశ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహుకు వ్యక్తిగతంగాను భారత్ తనకు ఎంతో ప్రత్యేకమని తెలిపారు.ఆయన మాట్లాడుతూ" నాకు వ్యక్తిగతంగా భారత్ ఎంతో ప్రత్యేకం.

## పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్ యుద్ధం.. సీన్‌లోకి ఎంటరైన ఇరాన్

తాజాగా 133 మంది అఫ్గాన్ తాలిబన్ కార్యకర్తలను హతమార్చినట్టు పాకిస్థాన్ తెలిపింది. తమ ఆర్మీ దాడిలో 133 మంది మరణించగా మరో 200 మంది తాలిబన్లు గాయపడ్డారని పేర్కొంది. అంతే కాకుండా అఫ్ఘనిస్థాన్ తాలిబన్ పోస్టులను ధ్వంసం చేసినట్లు పాక్ తెలిపింది. మరోవైపు పాకిస్థాన్ విమానాలను కూల్చివేసినట్లు అఫ్ఘనిస్థాన్ పేర్కొంది.తాలిబన్ దళాలు 19 చెక్ పోస్టులను స్వాధీనం చేసుకున్నాయని ప్రకటించింది. 55మంది పాకిస్థానీ సైనికులను హతమార్చారని తెలిపింది. ఇక రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతుంటే సీన్ లోకి ఇరాన్ ఎంట్రీ ఇచ్చింది. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రెండు దేశాల మధ్య చర్చలు సులభతరం చేయడానికి, రెండు దేశాల మధ్య అవగాహన మరియు సహకారం పెంపొందించడానికి అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ఎక్స్ పోస్ట్ ద్వారా తెలిపారు.

## రూ. 329కే కిలో నెయ్యి ఎలా వస్తుంది?

సోము వీర్రాజు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, తక్కువ ధరకు నాణ్యమైన నెయ్యి రావడం అసాధ్యమని, ఇది భక్తుల మనోభావాలతో ఆడుకోవడమేనని మండిపడ్డారు.సాధారణంగా మనం ఇంట్లో వాడే నాణ్యమైన నెయ్యి కిలో రూ. 2 వేల పలుకుతుంటే, కోట్లాది మంది ఆరాధించే వేంకటేశ్వరస్వామి ప్రసాదం కోసం రూ.329కే నెయ్యి ఎలా కొంటారని సోము వీర్రాజు నిలదీశారు. "రూ. 329కి నెయ్యి కొన్న వారు, ఇప్పుడు రూ. 658కి కొంటారా అని వితండవాదం చేస్తున్నారు. తక్కువ ధరకే ఆవు నెయ్యి వస్తుందంటూ డ్రామాలు ఆడితే దేవుడు కూడా క్షమించడు" అని హెచ్చరించారు. లడ్డూ ప్రసాదం విషయంలో రాజీ పడకూడదని, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సభలో ప్రజా సమస్యలపై చర్చ జరగడం లేదన్న ఆవేదనతోనే తాను వైర్లను కలపడానికి వెళ్లానని, అయితే తనపై దాడికి ఉసిగొల్పడం దారుణమని వీర్రాజు ఆవేదన వ్యక్తం చేశారు. "లక్షన్నర పైగా జీతం తీసుకుంటూ సభలో ప్రజల పక్షాన ప్రశ్నించే అవకాశం లేకపోతే బాధగా ఉంటుంది. ప్రశ్నలు వాయిదా వేయవద్దని కోరడానికి వెళితే అడ్డుకోవడం ఎంతవరకు సబబు?" అని ప్రశ్నించారు.

## చంద్రబాబు శిక్ష అనుభవించే కాలం దగ్గరపడింది

దగ్గరపడిందని మండిపడ్డారు.తిరుమల లడ్డూ వివాదంపై స్పందిస్తూ... దేవుడిపై నమ్మకం లేని చంద్రబాబు, రాజకీయ లబ్ధి కోసమే ప్రసాదాన్ని వివాదాల్లోకి నెట్టారని ఆరోపించారు. లడ్డూలో కల్తీ నెయ్యి వెనుక 'హెరిటేజ్' హస్తం ఉందని తేలింది అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కారణంతోనే అవసరాల కోసం ఎన్టీఆర్ కుటుంబాన్ని వాడుకొని వదిలేశారని, చివరకు మోదీ, కాంగ్రెస్ నాయకత్వాలను కూడా తన స్వార్థం కోసం వాడుకున్నారని విమర్శించారు.లక్షల కోట్లు సంపాదించాలనే లక్ష్యం తప్ప చంద్రబాబుకు ప్రజా శ్రేయస్సు పట్టదని, రాయలసీమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆ ప్రాంతానికి వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. జగన్, వైవీ సుబ్బారెడ్డి కుటుంబాలపై చేస్తున్న వ్యక్తిగత ఆరోపణలు ఆయన నీచ రాజకీయాలకు పరాకాష్ఠ అని లక్ష్మీపార్వతి దుయ్యబట్టారు.కుట్రలకు కేంద్రం, పాపాలకు కేంద్ర బిందువు చంద్రబాబు అంటూ వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి మండిపడ్డారు.

## చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ కన్నుమూతపై వైయస్ జగన్ సంతాపం

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ (90) గారు కన్నుమూయడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ సంతాపం వ్యక్తం చేశారు.దశాబ్దాల పాటు చిలుకూరు బాలాజీ స్వామివారి సేవలో అంకితభావంతో పనిచేసిన సౌందర్ రాజన్ గారు భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టిన గొప్ప ఆధ్యాత్మిక వేత్తగా గుర్తింపు పొందారని వైయస్ జగన్ పేర్కొన్నారు. సంప్రదాయాలను కాపాడుతూ ఆలయ పరిపాలనలోనూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించడంలోనూ ఆయన విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు.వారి మరణం ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటని పేర్కొన్న వైయస్ జగన్, సౌందర్ రాజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ మృతిపై వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఉద్యోగులకు 'భారీ' ఊరట..
## రూ. 745 కోట్ల బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం!

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రూ. 745 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుని బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేశారు.ఉద్యోగ సంఘాలతో గతంలో జరిగిన చర్చల సందర్భంగా.. 'పెండింగ్ బకాయిలను విడతల వారీగా క్లియర్ చేస్తాం' అని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో భాగంగా ఈ భారీ మొత్తాన్ని కేటాయించింది. జీతాలు, పెన్షన్ల బకాయిలు ఇతర అలవెన్సుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఈ నిర్ణయంతో పెద్ద ఉపశమనం లభించనుంది.స్థానిక సంస్థల బలోపేతానికి కూడా ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ.389 కోట్ల నిధులను విడుదల చేసింది. దీనివల్ల గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ మరియు ఇతర అత్యవసర పనులకు మార్గం సుగమం కానుంది.

## అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్మెంట్‌లో అవినీతి జరిగింది

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్మెంట్‌లో అవినీతి జరిగిందని మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.ఈ కేసులో చంద్రబాబు, నారాయణ, నారా లోకేష్ ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు ఈ కేసును నీరుగార్చాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్ కేసు ఓ మిస్టేక్‌గా మార్చాలని చూస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో అధికారులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. సీఐడీ అధికారులను బెదిరించి కేసులను కొట్టేయించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. న్యాయస్థానాల్లో అసైన్డ్ భూములు, ఇన్నర్ రింగ్ రోడ్ కేసుపై పోరాడతామని హెచ్చరించారు. ఈ కేసుకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా ఇవ్వడం లేదని, న్యాయస్థానాల నుంచే తీసుకుంటామని ఆళ్ల తెలిపారు.కాగా సీఎం చంద్రబాబు బెయిల్ రద్దుపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది.

## రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధం

మేడారం జాతర వేళ కరీంనగర్ పోలీస్ కమిషనర్‌పై తాను చేసిన వ్యాఖ్యలపై మరోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వివరణ ఇచ్చారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'కరీంనగర్ పోలీస్ కమిషనర్ మతమార్పిడులకు పాల్పడుతున్నారని నేను అనలేదు. ఆ మాటలు నేను అన్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకోవడానికి కూడా సిద్ధం. నన్ను వేధించాలనే తప్పుడు కేసు పెట్టి సీఐడీతో విచారణ చేస్తున్నారు. మినీ మేడారం జాతరకు 50 మందితో వెళ్లానని పోలీసులు చెబుతున్నారు. 50 మందితో వెళ్లినట్లు నిరూపిస్తే క్షణం ఆలోచించకుండా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. కావాలనే నన్ను టార్గెట్ చేశారు. ఎవరినీ వదలను. మా ప్రభుత్వం వచ్చాక అందరికీ వడ్డీతో సహా చెల్లిస్తా. పోలీసు ఉన్నతాధికారులు వారికి వారే చిక్కులు కొనితెచ్చుకుంటున్నారు' అని పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.కాగా, ఇప్పటికే తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి ఈ వ్యవహారంపై కౌశిక్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. 'ఎవరినీ ఉద్దేశపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను.

# అన్నదాత సుఖీభవపై విమర్శలు తగవు

పెరిగాయని ముఖ్యమంత్రి విమర్శించారు. అప్పట్లో రైతులను పట్టించుకోని వారు ఇప్పుడు విమర్శలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, గత బకాయిలను తీరుస్తూనే అన్నదాతకు అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అత్యాధునిక సాంకేతికతను జోడించబోతున్నట్లు సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు. రైతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనివల్ల సాగు ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రాయలసీమలో హార్టికల్చర్‌ను (ఉద్యానవన సాగు) పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని, దేశంలోనే ఎక్కువ పండ్ల సాగు జరిగే రాష్ట్రంగా ఏపీ రికార్డు సృష్టించిందని సీఎం సభకు గుర్తు చేశారు. అలాగే ప్రకృతి సేద్యాన్ని రాబోయే రోజుల్లో 50 లక్షల ఎకరాలకు విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకోసం వ్యవసాయ యాంత్రీకరణను మరింత పెంచుతున్నామని వివరించారు.రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దీనివల్ల రైతులకు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు నీటి సంరక్షణ చర్యలు తీసుకుంటున్నామని, అలాగే ఆక్వా సాగును కూడా మరింత ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచానికే 'ఆక్వా హబ్ గా మారుస్తామని, మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం ఉద్ఘాటించారు. రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించి ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి (క్యాంప్ కార్యాలయం) వెళ్లిన భట్టి విక్రమార్క..తన కుమారుడి వివాహ వేడుకకు రావాల్సిందిగా చంద్రబాబును సాదరంగా ఆహ్వానించారు.మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుక జరగనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన భట్టి విక్రమార్క, తప్పకుండా హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. ఈ భేటీలో భట్టి విక్రమార్కతో పాటు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఉన్నారు. ఉభయ రాష్ట్రాల నేతల మధ్య ఈ భేటీ ఆత్మీయంగా సాగింది.

స్పీకర్ అయ్యన్నపాత్రుడితో భేటీ

ముఖ్యమంత్రితో సమావేశం అనంతరం ఏపీ అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని కూడా భట్టి విక్రమార్క కలిశారు. తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేసి, వేడుకకు రావాల్సిందిగా ఆహ్వానించారు. మర్యాదపూర్వకంగా సభాపతిని కలిసిన తెలంగాణ మంత్రులుఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అయ్యన్నపాత్రుడిని కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహానికి రావాల్సిందిగా భట్టి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం వారు కాసేపు ముచ్చటించుకున్నారు. కాగా, మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో భట్టివిక్రమార్క తనయుడి వివాహం జరగనుంది.అంతకుముందు, ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉదయం మల్లు భట్టివిక్రమార్క బెజవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. దర్శనం అనంతరం భట్టివిక్రమార్కకు పండితులు వేదాశీర్వచనం అందించారు. అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు.ఏపీ సీఎం చంద్రబాబును తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహానికి హాజరు కావాలని చంద్రబాబును భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు.భట్టి విక్రమార్క కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహం మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. ఈ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల నేతలు కాసేపు ముచ్చటించుకున్నారు. ఈ సమావేశం పూర్తిగా మర్యాదపూర్వకంగానే జరిగిందని, ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టమవుతోంది. తన కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని చంద్రబాబును భట్టి విక్రమార్క కోరారు.మంత్రులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.ఆకస్మిక తనిఖీలకు వెళ్తారా? లేదా తాను మొదలు పెట్టాలా అని వైద్యాధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు.

# వర్సిటీల్లో 'మ్యాన్‌పవర్ ఆడిట్'.. 30 రోజుల్లో అక్రమ నియామకాలపై వేటు

జరిగిన అక్రమ నియామకాలపై ప్రత్యేకంగా 'మ్యాన్‌పవర్ ఆడిట్' నిర్వహిస్తామని, 30 రోజుల్లో నివేదిక తెప్పించుకుని అనర్హులపై వేటు వేస్తామని ఆయన స్పష్టం చేశారు.శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖపట్నం ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్.. ఏయూలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, కాంట్రాక్ట్, రోజువారీ వేతన సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ.. గత ప్రభుత్వంలో వర్సిటీల్లో వైసీపీ కార్యకర్తలను విచ్చలవిడిగా నియమించుకున్నారని, ఈ అక్రమాలపైనే మ్యాన్‌పవర్ ఆడిట్ చేపడుతున్నామని తెలిపారు. ఈ ఆడిట్ పూర్తయ్యాక, ఆర్థిక శాఖతో చర్చించి ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.అదేవిధంగా, ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని, మరో 45 రోజుల్లో ఆ నివేదిక ప్రభుత్వానికి అందుతుందని మంత్రి వెల్లడించారు. ఆ రిపోర్టు ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ఏయూ కీర్తి ప్రతిష్ఠలు మసకబారాయని లోకేశ్ విమర్శించారు. 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో 29వ స్థానంలో ఉన్న ఏయూ, 2023 నాటికి 76వ ర్యాంకుకు పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే 41వ ర్యాంకుకు మెరుగుపడిందని, త్వరలోనే వర్సిటీని టాప్-10లోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఆంధ్రా యూనివర్సిటీ వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సభ్యులు కోరగా, దానిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. రేపటి విశాఖ పర్యటనలో వీసీతో సమావేశమై శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్షిస్తానని, సభ్యుల సలహాలు కూడా తీసుకుని వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.రాజకీయాల్లో ప్రజాప్రతినిధుల మధ్య ఉండే బంధం వారి కుటుంబాల మధ్య కూడా అనుబంధంగా మారాలనే ఉద్దేశంతో ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కర్నూలు, నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని కూటమి ప్రజాప్రతినిధులకు, వారి కుటుంబసభ్యులకు గురువారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆత్మీయ విందు ఇచ్చారు. ఈ సమావేశం పూర్తిస్థాయి రాజకీయాలకు దూరంగా, ఒక ఫ్యామిలీ గెట్-టుగెదర్‌ను తలపించింది. రాజకీయ ఒత్తిళ్లకు దూరంగా, పూర్తి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ విందు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నేతల కుటుంబసభ్యులు ఒకరికొకరు పరిచయం చేసుకుని, సరదాగా ముచ్చటించారు. మంత్రి లోకేశ్ ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరించి, వారి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. "పిల్లలు ఏం చేస్తున్నారు? ఎక్కడ సెటిల్ అయ్యారు?" అంటూ ఆప్యాయంగా వాకబు చేశారు. ఈ క్రమంలో ఆయన సరదాగా మాట్లాడుతూ.. అబ్బాయిలకు 25 ఏళ్లకే పెళ్లి చేయాలని, తనకు 24 ఏళ్లకే వివాహమైందని గుర్తుచేసుకున్నారు. తన కుమారుడు దేవాన్ష్‌కు కూడా 25 ఏళ్లకు పెళ్లి చేసుకోవాలని ఇప్పటి నుంచే ట్యూన్ చేస్తున్నానంటూ నవ్వులు పూయించారు.ఈ ఆత్మీయ కలయికలోనూ లోకేశ్ తనదైన మార్క్ చూపించారు. నియోజకవర్గాల అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం ఆయా నేతలు గతంలో తనకు ఇచ్చిన వినతిపత్రాలపై తీసుకున్న చర్యల పురోగతిని వివరిస్తూ ప్రత్యేక నివేదికలను వారికి అందజేశారు. ఎన్ని పనులు పూర్తయ్యాయి, ఏవి పరిశీలనలో ఉన్నాయి, ఇంకా ఏవి మొదలుకాలేదు అనే వివరాలను స్పష్టంగా తెలియజేశారు. విందుకు హాజరైన మహిళామణులను గౌరవిస్తూ వారికి మంగళగిరి పట్టుచీరలను ఆత్మీయంగా బహూకరించారు. విందు ముగిసిన అనంతరం, ఇంటి గేటు వరకు స్వయంగా వచ్చి ప్రతి ఒక్కరికీ ఆత్మీయంగా వీడ్కోలు పలికి వారిని సాగనంపారు.ఈ సమ్మేళనానికి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు పీవీ పార్థసారథి, కేఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు హాజరయ్యారు. అలాగే నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, పత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవింద్ బాబు, కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఏపీ శాసనసభలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ఎమ్మెల్యే వాల్మీకి పార్థసారథి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ప్రస్తుతం 943 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు కోటి 40 లక్షల మంది ప్రజలు ఈ సేవలను పొందారని వివరించారు. వాట్సాప్ గవర్నెన్స్‌కు కృత్రిమ మేధస్సును జోడించి యూజర్ ఫ్రెండ్లీగా మార్చామని చెప్పారు.ఉన్న సౌకర్యాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా చేశామని తెలిపారు.

# ఆరోగ్యంపై ఆందోళన అనవసరం..రొటీన్ చెకప్‌లో భాగంగా ఆస్పత్రికి వచ్చా

ఈ మేరకు ఆయన వివరణ ఇచ్చారు. బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్ అంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో ఆయన క్లారిటీ ఇచ్చారు. అటు, బొత్స కుటుంబ సభ్యులు కూడా ఈ ప్రచారాన్ని ఖండించారు. తాను ఆరోగ్యంగానే ఉన్నానని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. తన ఆరోగ్యంపై ఆందోళన అనవసరమన్న బొత్స.. రొటీన్ చెకప్‌లో భాగంగా ఆస్పత్రికి వచ్చానని ఆయన స్పష్టం చేశారు. బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారంటూ సోషల్ మీడియాలో వార్తలు రావడంతో ఆయన స్పందించారు.. తాను ఆరోగ్యంగానే ఉన్నానని తెలిపారు.'ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపించానని తెలంగాణ అసెంబ్లీలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.. అది వాస్తవమా? కాదా?.. రేవంత్ వ్యాఖ్యలను చంద్రబాబు ఎందుకు ఖండించలేదు? రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడతారా?.. అది చూస్తూ మేం ఊరుకోవాలా? ప్రతిపక్షంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం సభలో మేం ప్రశ్నిస్తే సమాధానం చెప్పరా? మీరు ఏం చెప్పినా మేం తలూపాలా..?" అంటూ శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ నిప్పులు చెరిగారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతలను ఈ ప్రభుత్వం పూర్తి చేస్తుందో లేదో సూటిగా జవాబు చెప్పాలి అని నిలదీశారు. అధికారపక్షం జవాబు చెప్పకుండా దాటవేయటాన్ని బట్టి రేవంత్‌రెడ్డి చెప్పిందే నిజమేనని ఒప్పుకున్నట్లైందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మేం అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పలేక దాటవేత ధోరణి ఎందుకు అని ప్రశ్నించారు. 'సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి.. లేదంటే సమాధానం చెప్పలేం.. తర్వాత చెబుతామని ఒప్పుకోండి. ఇది రాజకీయ అంశం కాదు.. రాష్ట్ర ప్రజలకు సంబంధించిన విషయం' అని తేల్చి చెప్పారు. చంద్రబాబుతో తనకున్న సన్నిహిత సంబంధాలతో రాయలసీమ లిఫ్ట్ పనులను నిలిపివేయించానని రేవంత్‌రెడ్డి పేర్కొనటంపై అధికారపక్షం సమాధానం చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఈ ప్రాజెక్టు రాయలసీమకు ఎంత అవసరమో గుర్తించి ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎన్ని గొడవలు వచ్చినా పనులు చేపట్టామని గుర్తు చేశారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా 'పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్'పై గురువారం శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ఇషాక్‌బాషా, పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడారు. దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ 2014లో పూర్తయిందని, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్‌జీటీ) ఆదేశాల మేరకు నిలిపివేశారని, ఆ పథకంలో 22.82 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. రాయలసీమకు ఎంతో అవసరమైన ఆ ప్రాజెక్టును పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా డిమాండ్ చేశారు. రాయలసీమ నీటి కష్టాలను తీర్చేందుకు వైఎస్ జగన్ ఆ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఆ ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రాయలసీమకు తీవ్ర నష్టం జరుగుతోందని, రాయలసీమ వాసిగా దీనికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారని ఇషాక్ బాషా ప్రశ్నించారు. స్వప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వంతో లాలూచీ పడి రాయలసీమకు హక్కుగా రావాల్సిన నీటిని ఆపడం న్యాయమా? దాన్ని పూర్తి చేస్తారా? లేక రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతారా? అని ఇషాక్ బాషా ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అవసరంలేదని చంద్రబాబు చెప్పడం దుర్మార్గమని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మండిపడ్డారు. పోతిరెడ్డిపాడు నుంచి గత 20 ఏళ్లుగా నీటిని పూర్తిగా వాడుకోలేకపోయామన్నారు. రేవంత్‌రెడ్డి ప్రకటనను సీఎం, నీటిపారుదల శాఖ మంత్రి ఖండించకపోవడం దారుణమన్నారు. ఎత్తిపోతల ప్రాజెక్టును కచ్చితంగా చేపట్టి రాయలసీమ ఎడారి కాకుండా కాపాడాలని కోరారు.

# సభను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

సభ నిర్వహణకు అంతరాయం కలిగించే వైసీపీ సభ్యుల చర్యలను ఖండించారు. కల్తీ నెయ్యి మరియు తిరుమల లడ్డూ అంశాలపై చర్చ విషయంలో మండలిలో గందరగోళం నెలకొనడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. చర్చకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. బీఏసీ సమావేశం ఏర్పాటు చేయాలని, ఎన్ని రోజులైనా చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. సభలో మేము లేనివి మాట్లాడలేదు, ఉన్న విషయాలనే ప్రస్తావిస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇవ్వకపోయినా, బీఏసీలో ఒప్పుకున్న అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. తిరుమల లడ్డూ అంశంపై మార్చి 4, 5, 6, 7 తేదీల్లో ఎన్ని రోజులైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి తెలిపారు. చర్చ జరిగితే నిజాలు బయటపడతాయనే భయంతోనే ప్రతిపక్షం సభకు అంతరాయం కలిగిస్తోందని మంత్రి విమర్శించారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తి చర్చకు ముందుకు రాకపోవడం ప్రతిపక్ష సభ్యుల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. సభను సజావుగా నడవనీయకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ఫలించవని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు. ఏపీ అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్‌పై మంత్రి అచ్చెన్నాయుడు ప్రసంగించారు. వ్యవసాయంలో డీప్ టెక్నాలజీ, కృత్రిమ మేధ, డ్రోన్ల వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం 11.64 శాతం వృద్ధి రేటును సాధించామని తెలిపారు. ఈ సంవత్సరం 16 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా సాగు సమాచారాన్ని అందుబాటులో ఉంచామని చెప్పారు. 'రైతన్నా మీకోసం' పేరుతో ఇటీవల వారోత్సవాలు నిర్వహించామన్నారు. 22.5 లక్షల పంపుసెట్లకు పగటిపూట 9 గంటల విద్యుత్ అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ కోసం రూ.13,720 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వివరించారు.వరి, చెరకు వంటి పంటలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఖరీఫ్ సాగు లక్ష్యం 31.21 లక్షల హెక్టార్లు కాగా, 33.03 లక్షల హెక్టార్లు సాగు జరిగిందన్నారు. రబీలో 22.08 లక్షల హెక్టార్లు సాగైందని తెలిపారు. యాంత్రీకరణ, డిజిటలైజేషన్‌పై దృష్టి సారించామని చెప్పారు. గతేడాది చాలా పంటల ధరలు తగ్గిపోయాయని, పొగాకు వంటి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి చరిత్ర సృష్టించామని చెప్పారు. మిర్చి ధర తగ్గినప్పుడు జగన్ గుంటూరు వెళ్లి ఆందోళన చేశారని, కానీ ఈ ఏడాది ధర పెరిగినప్పుడు ప్రభుత్వాన్ని ప్రశంసించాలి కదా అని వ్యాఖ్యానించారు. ష్రింప్ ఎక్స్‌పోర్టుల్లో అమెరికా సుంకాల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని అనుకున్నామని, కానీ ఇప్పుడు సుంకాలపై రిలాక్సేషన్ వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ హార్టికల్చర్ చేసేం దుకు ముందుకు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందోని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. గృహనిర్మాణం, ప్రజా సంబంధాలు, సమాచార శాఖలపై మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. 2019-24 మధ్య గృహనిర్మాణ శాఖ నిర్వీర్యమై పోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పట్టుమని 100 మంది కూడా ఒక కాలనీలో నివసించే పరిస్థితి లేదన్నారు.

# బంధం బలోపేతం

భాగస్వామ్యంగా మార్చుకున్నాయి. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని, ఇందుకోసం చర్చలు వేగవంతం చేయాలని నిర్ణయాని కొచ్చాయి. గాజా శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఘర్షణల వల్ల మానవత్వం బలి కావొద్దని అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్‌కు చేరుకున్న ప్రధాని మోదీ గురువారం జెరుసలేంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై వారిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. భారతదేశ రక్షణ ప్రయోజనాలు మధ్య ఆసియాలో శాంతి, స్థిరత్వంతో ప్రత్యక్షంగా ముడిపడి ఉన్నాయని మోదీ ఉద్ఘాటించారు. కల్లోలిత గాజాలో సాధ్యమైనంత త్వరగా శాంతియుత పరిస్థితులు నెలకొనాలని కోరుకుంటున్నట్లు స్పష్టంచేశారు. మోదీ, నెతన్యాహూ భేటీ సందర్భంగా భారత్, ఇజ్రాయెల్ మధ్య మొత్తం 17 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. కృత్రిమ మేధ(ఏఐ), వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, తయారీ, సంస్కృతి, సముద్ర సంబంధిత వారసత్వ బంధం, వ్యవసాయం తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్ఠం చేసుకోవడమే ధ్యేయంగా ఇరుదేశాలు ఈ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అంతేకాకుండా రక్షణ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం బదిలీ చేసుకోవడం ద్వారా మిలటరీ హార్డ్‌వేర్ అభివృద్ధి, ఉత్పత్తి విషయంలో కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించాయి. మోదీ, నెతన్యాహు సమావేశంలో అమెరికా ఇరాన్ ఘర్షణ అంశంతోపాటు మధ్య ఆసియా పరిణామాలు ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చాయి. సమస్యలు, సంక్షోభాలను సంప్రదింపులు, దౌత్య మార్గాలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అమెరికాఇరాన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడానికి శాంతియుత పరిష్కారం కోసం తమవంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భారత్, ఇజ్రాయెల్ దేశాలు తమ సంబంధాన్ని 2017లో వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాయి. తాజాగా ఆ బంధం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారింది. ఆర్థిక సహకారమే రెండు దేశాలకు గ్రోత్ ఇంజన్ అని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. పరస్పరం పెట్టుబడులను ప్రోత్సహించుకోవడానికి గత ఏడాది ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందంపై సంతకాలు చేశామని వెల్లడించారు. అతి త్వరలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదుర్చుకోబోతున్నామని ప్రకటించారు. ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాటం సాగించాలని తాము నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రపంచంలో ఉగ్రవాదానికి స్థానం లేదన్నారు. అత్యాధునిక సాంకేతికతల విషయంలో ఇజ్రాయెల్‌తో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంటామన్నారు. ఏఐ, క్వాంటమ్, క్రిటికల్ మినరల్స్ విషయంలో సహకారాన్ని వేగవంతం చేస్తామని వివరించారు. భారత యూపీఐ సేవలను ఇజ్రాయెల్‌లో ప్రవేశపెట్టడానికి ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. రక్షణ రంగంతోపాటు పౌర అణు ఇంధనం, అంతరిక్ష రంగాల్లో సహకారాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు.

## శాసన మండలిలో సీనియర్ సభ్యుడు సోము వీర్రాజుపై వైసీపీ ఎమ్మెల్సీల దాడి యత్నం-ప్రజాస్వామ్యానికి మచ్చ,నాగిరెడ్డి స్వామి



**ఆలమూరు, ఫిబ్రవరి 27(అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్, సీనియర్ ఎమ్మెల్సీ సోము వీర్రాజు పై వైసీపీ సభ్యులు భౌతిక దాడి యత్నం చేయడం ప్రజాస్వామ్య విలువలకు తీవ్ర మచ్చగా మారిందని కోనసీమ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల అధ్యక్షుడు సుంకర శ్రీరాములు అధ్యక్షతన ఆలమూరు మండల చొప్పెల్ల లో జరిగిన సమావేశంలో ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడిన అయ్యాజీ వేమా, "సభలో సీనియర్ సభ్యుడైన సోము వీర్రాజు వారిపై ఇలాంటి అసభ్యకర భౌతిక దాడి ప్రయత్నం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని,ప్రశ్నించే గొంతును అడ్డుకోవడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని అన్నారు.ప్రజాస్వామ్యం ఇలాంటి చర్యలను ఎన్నటికీ ఊరుకోదు" అని తీవ్ర విమర్శలు గుప్పించారు.హోం మంత్రి అనిత, మహిళా మంత్రులు ఉన్నప్పటికీ వైసీపీ సభ్యులు గౌరవం లేకుండా ప్రవర్తించారని, సభా సభ్యతా సంస్కారాలను పూర్తిగా ఉల్లంఘించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బలుసు శ్రీనివాస్, మండల యువమోర్చ అధ్యక్షులు ఎన్ సాయిరామ్,తదితర బీజేపీ నాయకులు పాల్గొని ఘటనను ఖండించారు.బీజేపీ నేతలు శాసన సభలో అసభ్య ప్రవర్తనకు వ్యతిరేకంగా తమ నిరసనను తీవ్రంగా నమోదు చేస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు చదువుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి,శ్రీ సత్య స్కూల్ వార్షికోత్సవంలో తనికెళ్ల భరణి






**ఆలమూరు, ఫిబ్రవరి 27(అఖండ భూమి న్యూస్):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ సినీ నటులు, రచయిత తనికెళ్ల భరణి సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక శ్రీ సత్య విద్యానికేతన్ 25వ వార్షికోత్సవ వేడుకలకు శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని పంట పొలాల మధ్య ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న ఈ పాఠశాలలో విద్యార్థులు చక్కటి విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. అందుకు తల్లిదండ్రులు కూడా తగిన సహాయ సహకారాలు అందించాలన్నారు. సెల్ ఫోన్లు, సోషల్ మీడియాలకు విద్యార్థులను దూరంగా ఉంచేందుకు తల్లిదండ్రులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ పాఠశాలను ఇంత చక్కటి వాతావరణంలో నిర్వహిస్తున్న స్కూల్ కరస్పాండెంట్ విజయకుమార్, ముఖ్య సలహాదారులు జేజే పుత్ర కుమార్,ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. అలాగే పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తనికెళ్ల భరణితో పాటు మరో ముఖ్య అతిథి రావులపాలెం విక్టరీ సంస్థల అధినేత గొలుగూరి వెంకటరెడ్డి చేతులమీదుగా ప్రశంస పత్రాలు, జ్ఞాపకలను అందజేశారు.అలాగే ఈ స్కూల్ వ్యవస్థాపకులు సత్యనారాయణ, సత్యవతి దంపతుల షష్టిపూర్తి కార్యక్రమం కూడా ముఖ్య అతిథుల సమక్షంలో జరిగింది. అనంతరం తనికెళ్ళ భరణి ని శాలువా,జ్ఞాపికలతో పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.

## యానాదుల (గిరిజన) సమస్యలపై కలెక్టర్ గారికి వినతి పత్రాలు అందజేసిన వానాదుల గిరిజన యూత్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్




**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు బాపట్ల జిల్లా కలెక్టర్ ఆఫీస్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జరిగిన గిరిజన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో వేటపాలెం, బాపట్ల,నిజాంపట్నం చెరుకుపల్లి మండలాలలోని గిరిజన ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలు పై బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కి వినతిపత్రాలు అందజేసిన యానాదులు (గిరిజన) యాత్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కొమరగిరి వెంకట ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి గందళ్ళ నరేష్, సంయుక్త కార్యదర్శి ఇండ్ల సుధాకర్, వేటపాలెం మండలం మహిళ అధ్యక్షురాలు రాపూరి అల్లూరమ్మ మరియు తదితరులు పాల్గున్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ విక్రయిస్తూన్నా దుకాణదారుడు కి వెయ్యి రూపాయలు ఫైన్ విధించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్లు ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** కసాపురం సురేష్ పట్టణంలో ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలపై మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి ఉక్కు పాదం మోపుతున్నారు ఇందులో భాగంగా శుక్రవారం సింగల్ యూస్ ప్లాస్టిక్ రైడ్స్ లో భాగంగా నేడు గోకుల్ కిరాణా స్టోర్ నందు నిల్వ ఉంచిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను భారీ మొత్తం లో పట్టుకోవడం జరిగింది, గోకుల్ కిరాణా స్టోర్ యజమానికి 10,000/- రూపాయలను ఫైన్ విధించి అనంతరం సీజ్ చేసిన ప్లాస్టిక్ మొత్తాన్ని ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగింది, పట్టణ ప్రజలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల వాడకుండా గుడ్డ సంచులను ఉపయోగించాలని మున్సిపల్ కమిషనర్ గారు కోరారు.ఈ రైడ్ నందు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి ప్రతాప్ ఏఈ గారు శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి శానిటరీ సెక్రటరీస్ పాల్గొన్నారు

## విద్యార్థుల విద్యా వికాసానికి ఎంతగానో దోహదం

**పిల్లల్లో దాగివున్న సృజనాత్మకత వెల్లడవుతుంది**

**ఎంఈఓ 1 కే సతీష్**




**రౌతులపూడి, ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** పాఠశాలలో నిర్వహించే సైన్స్ డే సెలబ్రేషన్స్, ఫుడ్ ఫెస్టివల్స్ వంటివి విద్యార్థుల విద్యా వికాసానికి ఎంతగానో దోహదపడతాయని ఎంఈఓ 1 కే సతీష్ పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలువడుతుందన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ వేద స్కూల్లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్, సైన్స్ డే సెలబ్రేషన్స్ కు ఆయన విచ్చేసి పరిశీలించారు. విద్యార్థులు రూపొందించిన పలు అంశాలతో కూడిన సైన్స్ పరికరాలను ఆయన వీక్షించారు. వాటిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వ్యక్తపరిచిన అంశాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొని భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ఎస్సీ,ఎస్టీలకు ఎంతో మేలు డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు

**నిమ్మకాయల రంగనాగ్ తో కలిసి పథకాన్ని ప్రారంభించిన తుమ్మల బాబు**




**సామర్లకోట (అఖండభూమి న్యూస్ ఫిబ్రవరి 27):** ఎస్సీ,ఎస్టీలను నయవంచన చేసిన నమ్మకద్రోహి జగన్మోహన్రెడ్డి అని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మండిపడ్డారు.శుక్రవారం సామర్లకోట పట్టణం బ్రౌన్ పేట్ సెంటర్లో ఎస్సీ,ఎస్టీ వర్గీయులకు చెందిన గృహ విద్యుత్ వినియోగదారులకి ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద ఉచిత సౌర విద్యుత్ అందించే సోలార్ కరెంటును టిడిపి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాథ్ తో కలిసి ఆయన ఉచిత సోలార్ కరెంటును ప్రారంభించారు.ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ నెలకు 200 యూనిట్లు లోపు విద్యుత్ వాడేవారు ఈ పథకానికి అర్హులని, సొంత ఇల్లు ఉండి ఇంటిపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయడానికి స్థలం ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వం వారు ఇస్తున్న పూర్తి ఉచిత సోలార్ విద్యుత్తును వినియోగించుకోవాలని తెలియజేశారు.రెండు కిలో వాట్ల సోలార్ వ్యవస్థ ద్వారా నెలకు సుమారు 250 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని,తద్వారా ఆ ఇంటి మొత్తానికి విద్యుత్ సరఫరా ఉచితంగా అందుతుందని తెలియజేశారు. ఈ సోలార్ కరెంటు ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గి ఆర్థికంగా మరియు పర్యావరణనికి కూడా మేలు చేకూరుతుంది అని తెలియజేశారు.గత జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ సోదరీ సోదరీమణులను మోసం చేసి వారికి ఎటువంటి వనరులు గాని పథకాలు గాని అందకుండా ఎస్సీ ఎస్టీ సంబంధించిన 27 పథకాలు రద్దు చేయడం జరిగిందని తెలియజేశారు.జగన్మోహన్రెడ్డి చేసిన అనాలోచిత నిర్ణయాలు వల్ల రాష్ట్రంలో ఉన్న వ్యవస్థలన్నీ చిన్న భిన్నం అయిపోయి తద్వారా రాష్ట్రం వెనుకబడిందని దాన్ని మళ్ళీ తిరిగి సరైన గాడిలోకి పెట్టే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియజేశారు.కూటమి ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ సోదరులకు అనేక సబ్సిడీ పథకాలు అమల్లోకి తీసుకువచ్చారని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలియజేశారు.అభివృద్ధి చేసిన వాళ్ళని చూసి మీ ఓటు వేయాలని జాలిపడి ఓటు వేయొద్దని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎస్.ఈ.ప్రసాద్,ఈఈ ప్రభాకర్,సామర్లకోట మార్కెట్ కమిటీ చైర్మన్ అందుగుల మణికుమారి జార్జ్,పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్,గౌరవ అధ్యక్షులు ఆడవాళ్ళ కుమార్ స్వామి,కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పిట్టా జానకి రామారావు,తుమ్మల ప్రసాద్,మడగల శ్యామ్ కుమార్, ఎండి సపుల్ల,బలుసు వాసు, బొందల రామలక్ష్మి,గుడాల శంకర్,కూటమి నాయకులు పాల్గొన్నారు

# పేదల సొంతింటి కల సాకారంతో వారి గౌరవం, భద్రతకు ప్రభుత్వం మద్దతుగా నిలుస్తోంది : ప్రత్తిపాటి

**గృహ నిర్మాణ రంగానికి రూ.6357 కోట్లు కేటాయించడం శుభపరిణామం**

**పేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న బాధ్యతలో ఇది తొలి విజయం**

**గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల ఇంటిస్థలాలు పేదలకు ఉచితంగా ఇవ్వాలన్న సీఎం నిర్ణయానికి తిరుగులేదు**

**2014-19 మధ్య నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణ పూర్తికి ప్రభుత్వం సహకరించాలి**

**టిడ్కో గృహాల్లో అన్నివసతులు కల్పిస్తే, నివాసానికి ప్రజలు సుముఖమే**

**విద్య, వైద్యసౌకర్యాలు, ప్రార్థనామందిరాలు, దుకాణ సముదాయాలు, శ్మశానం, కమ్యూనిటీ భవనాలు, కల్యాణమండపాలు నిర్మాణాలు చేపట్టాలి**

**గత ప్రభుత్వంలో జరిగిన ఇళ్లస్థలాల అవినీతిపై ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టాలి**

**ప్రత్యేక విచారణ కమిటీ వేసి, అవినీతి పరుల్ని శిక్షిస్తేనే ప్రభుత్వంపై ప్రజల నమ్మకం రెట్టింపు అవుతుంది**

**చిలకలూరిపేటలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, మాజీ అవినీతి మంత్రి దోపిడీపై సొంతపార్టీ వారే కోర్టులను ఆశ్రయించారు**

**ప్రజా తిరుగుబాటుతో నాటి అవినీతి మంత్రి భూ యజమానుల నుంచి తీసుకున్న సొమ్మును వెనక్కిచ్చేశారు.**

**ఇళ్లస్థలాలకు అవసరమైన భూమిని ప్రభుత్వం నుంచి ఎక్కువ ధర ఇప్పిస్తామని రూ.3 నుంచి రూ.10లక్షల వరకు చెక్కుల రూపంలో తీసుకున్నారు.**



**చిలకలూరిపేట ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** పేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న గొప్ప లక్ష్యసాధనలో భాగంగా కూటమి ప్రభుత్వం గృహనిర్మాణ రంగానికి బడ్జెట్లో రూ.6,357 కోట్లు కేటాయించి, తమకంటూ ఒక మంచి ఇల్లు ఉండాలనుకునే పేదల భద్రత, గౌరవానికి మద్దతుగా నిలుస్తోందని, భవిష్యత్ పై వారి కుండే నమ్మకాన్ని నిజం చేస్తోందని ప్రత్తిపాటి వివరించారు. శుక్రవారం శాసనసభలో గృహనిర్మాణ రంగానికి నిధుల కేటాయింపులు : ప్రభుత్వ లక్ష్యం అనే అంశంపై జరిగిన చర్చలో మాజీమంత్రి ప్రసంగించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన - 2.0లో భాగంగా దేశవ్యాప్తంగా 2కోట్ల ఇళ్లనిర్మాణం కేంద్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంటే, ఎన్టీఆర్ గృహనిర్మాణపథకం అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఏపీలోని కూటమిప్రభుత్వం 2024- 25 నుంచి, 2028-29 వరకు 17,63,761 గృహాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పేదల కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం గొప్ప బాధ్యతతో ముందుకు వెళతోంది అనడానికి ఇదే నిదర్శనమని ప్రత్తిపాటి చెప్పారు. షీర్ వాల్ టెక్నాలజీతో కట్టినందునే నేటికీ టిడ్కో ఇళ్లు చెక్కుచెదరలేదు చిలకలూరిపేటలో 4512 టిడ్కో గృహాలు పూర్తయితే 3వేల ఇళ్లలో నివాసముంటున్నారు. 2014-19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం 2,04,600 ఇళ్లను యుద్ధప్రాదిపతికన షీర్ వాల్ పరిజ్ఞానంతో నిర్మించిందని, గత ప్రభుత్వం ఆ ఇళ్లను పూర్తిగా గాలికి వదిలేసినా, నేటికీ అవి చెక్కుచెదరకుండా ఉన్నాయంటే చంద్రబాబు తీసుకొచ్చిన సరికొత్త నిర్మాణ పరిజ్ఞానమే కారణమని ప్రత్తిపాటి తెలిపారు. ఆనాడు ఎలక్ట్రానిక్ డ్రా పద్ధతిలో ఇళ్లను కేటాయిస్తే, గత ప్రభుత్వం ఇష్టానుసారం అనర్హులకు కూడా ఇళ్లు కేటాయించిందన్నారు. చిలకలూరిపేటలో అప్పటి మంత్రి నారాయణ సహకారంతో 4,512 ఇళ్లను డ్రా తీసి లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాకే ఆ ఇళ్లన్నీ సకల హంగులతో పూర్తిచేసి 3వేల ఇళ్లలో కుటుంబాలు నివాసముండేలా చేయడం జరిగిందన్నారు. మరో 1008 గృహాల్లో చిన్నచిన్న నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. మొత్తం 5520 ఇళ్లన్నీ కుటుంబాలతో నిండిపోతే, అక్కడే దాదాపు 20వేల మంది నివాసముంటారని ప్రత్తిపాటి తెలిపారు.

### సకల వసతులు కల్పిస్తేనే నివాసానికి ప్రజలు ఇష్టపడతారు

టిడ్కో గృహాల్లో ఉండటానికి ఇళ్లు పొందినవారు ఆసక్తిగానే ఉన్నారని, కానీ అక్కడ వారికి అవసరమైన వివిధ రకాల మౌలికవసతులు కల్పించాలని కోరుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. విద్య, వైద్య భవనాలు. ప్రార్థనామందిరాలు, దుకాణ సముదాయాలు, కుల చేతి వృత్తుల వారికి అవసరమైన వసతులు, కల్యాణమండపాలు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశానం వంటి వాటిపై ప్రజల నుంచి అభ్యర్థనలు వస్తున్నట్టు ప్రత్తిపాటి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఏర్పాట్లు పూర్తయితే ముఖ్యమంత్రి అనుకున్న విధంగా టిడ్కో సముదాయాలు మరో మినీ పట్టణాలను తలపిస్తాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వేలకోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన ఇళ్లు పాడైపోకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అదే విధంగా బహుళ అంతస్తుల భవనాలుగా నిర్మించిన టిడ్కో గృహాల్లో లిఫ్టుల సౌకర్యం కూడా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.

### నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

పీఎంఏవై గ్రామీణ్ పథకం కింద గృహనిర్మాణ నిమిత్తం రూ.2.39 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులకు అందిస్తున్నాయని, దానిలో బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు, రూ.లక్ష వరకు రాయితీ ఇస్తున్నామని, దానిలో జరిగే జాప్యాన్ని ప్రభుత్వం తక్షణమే తొలగించాలని ప్రత్తిపాటి కోరారు. 2014-19లో మొదలుపెట్టిన కొన్ని గృహాలు ఇప్పటికీ అసంపూర్ణంగా ఉన్నాయని, ప్రతినియోజకవర్గంలో ఈ సమస్య ఉందని, చాలాచోట్ల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణదశలోనే నిలిచిపోయాయని ప్రత్తిపాటి తెలిపారు. ఈ తరహా నిర్మాణాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉందన్నారు. 2019-24 మధ్యకాలంలో చేపట్టిన గృహ నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు బిల్లులు అందుతున్నాయని, 2014-19 మధ్యకాలం నాటి నిర్మాణాల విషయమే ప్రశ్నార్థకంగా మారినందున ప్రభుత్వం తక్షణమే సమస్యపై స్పందించాలన్నారు.

### గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల ఇంటిస్థలాలు...

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ప్రభుత్వాన్ని పేదలు జీవితాంతం గుర్తుంచుకునేలా సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఇంటిస్థలాలు లేని గ్రామాల్లోని పేదలకు ఉచితంగా 3 సెంట్లు, పట్టణాల్లోని వారికి 2 సెంట్లు ప్రభుత్వమే అందిస్తుందన్న నిర్ణయం తిరుగులేనిదని ప్రత్తిపాటి కొనియాడారు. ఇళ్ల స్థలాలు కావాలంటూ ఇప్పటికే ప్రజల నుంచి దరఖాస్తులు వస్తున్నాయన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో ఈ తరహా ఆలోచన ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం అందించే ఇళ్ల స్థలాల్లో ముందుగానే రోడ్లు, డ్రైనేజ్ లు, విద్యుత్ సౌకర్యం వంటి వసతులు కల్పించాకే పేదలకు స్థలాలు ఇస్తే బాగుంటుందని ప్రత్తిపాటి సూచించారు.

### ఇళ్ల స్థలాల పేరుతో జరిగిన అవినీతిపై ప్రత్యేక విచారణ కమిటీ వేయాలి

చిలకలూరిపేటలో భూ యజమానుల నుంచి ముందే రూ.3 నుంచి రూ.10లక్షలు వసూలు చేశారు.గత ప్రభుత్వం నివాసానికి పనికిరాని భూములను పేదలకు ఇళ్లస్థలాలుగా ఇచ్చి, వారిని మోసగించిందని, రాష్ట్రంలో ఆనాడు ఇచ్చిన సెంటుపట్టాల్లో చాలావరకు నిరుపయోగంగానే ఉన్నాయని ప్రత్తిపాటి సభకు తెలియచేశారు. చిలకలూరిపేటలో గతపాలకులు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో జరిగిన అవినీతిపై సొంతపార్టీవారే కోర్టులకు వెళ్లారన్నారు. కేవలం ఇళ్లస్థలాల కోసమే 251 ఎకరాల భూమి కొన్నారని, దానిలో భాగంగా ప్రభుత్వం నుంచి అధికధర ఇప్పిస్తామని భూయజమానుల్ని మోసగించి, వారినుంచి ముందే రూ.3 నుంచి రూ.10 లక్షల వరకు చెక్కులు తీసుకొని గత ప్రజాప్రతినిధి, మాజీఅవినీతి మంత్రి భారీ దోపిడీకి పాల్పడ్డారని ప్రత్తిపాటి తెలియ చేశారు. ఈ విధంగా ప్రతి నియోజకవర్గంలో పెద్దఎత్తున అవినీతి జరిగిందన్నారు. చిలకలూరిపేటలో జరిగిన అవినీతిపై మాజీమంత్రి విడదల రజినీ దోపిడీనీ నిరసిస్తూ సొంతపార్టీ వారే కోర్టులను ఆశ్రయించడంతో తీసుకున్న సొమ్ము వెనక్కు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. వినుకొండలోనూ ఇదేవిధంగా జరిగిందన్నారు. ఈ వ్యవహారంపై కూటమిప్రభుత్వం వెంటనే ప్రత్యేక విచారణ జరిపించాలని, అందుకోసం విచారణా కమిటీని ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి సభాముఖంగా కోరారు. ఇళ్ల స్థలాల పేరిట గత ప్రభుత్వం చేసిన భారీ దోపిడీని ప్రజల ముందు ఉంచి, అవినీతిపరుల్ని శిక్షిస్తేనే ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న నమ్మకం మరింత బలపడుతుందన్నారు.

## ఏపీఆర్ జే సి ప్రిన్సిపాల్ కు ఏపీ ఆర్ సెట్ లో 6 వ ర్యాంకు



**జి మాడుగుల ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** ఏపీఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ కు ఏపీ ఆర్ సెట్ లో 6 వ ర్యాంక్ సాదించినట్టు ప్రిన్సిపాల్ పారయ్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 17 విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పి హెచ్ డి సీట్లు భర్తీ చేసేందుకై పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నిర్వహించిన ఏ పి ఆర్ సెట్ లో జిమాడుగుల ఏపీఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ యండమూరి పారయ్య రాష్ట్రస్థాయిలో 6 వ ర్యాంకు సాధించారు.2025 నవంబర్ లో రాత పరీక్ష, 2026 ఫిబ్రవరి లో మౌఖిక పరీక్ష నిర్వహించి గురువారం ఫలితాలను విడుదల చేశారు. 6 వ ర్యాంకు సాధించిన ప్రిన్సిపాల్ పారయ్య మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో శాస్త్రీయ విజ్ఞానంపై పరిశోధన చేయాలని ఆసక్తి ఉన్నట్లు తెలిపారు.

## కసాపురం ఆంజనేయుడు హుండీ లెక్కింపు



**గుంతకల్లు ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి శుక్రవారము హుండీలు లెక్కింపు చేయగా, 29 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా రూ. 25,56,798/- లు 18 గ్రాముల 240 మిల్లి గ్రాముల బంగారం, వెండి 000-910-000, యు ఎస్ ఏ వన్ డాలర్స్ 3 చీశీ'ం మరియు అన్నదానం హుండీ ద్వారా 92,260/- లు భక్తులు సమర్పించియున్నారు.. ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో, ఆలయ కార్యనిర్వాహణధికారి/ ఉప కమీషనరు మేడేపల్లి విజయరాజు, అనువంశిక ధర్మకర్త శ్రీమతి కే. సుగుణమ్మ , గుంతకల్లు సమూహ దేవాలయాల కార్యనిర్వహణాధికారి శ్రీ మఠం మల్లికార్జున అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓ. వెంకటేశ్వరుడు, సూపరింటెండెంట్ లు వెంకటేశులు , రామ్మోహన్ రావు , ఇతర ఆలయ సిబ్బంది , ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, మండి బజార్ బ్రాంచ్ వారు, పోలీసులు, గ్రామ ప్రజలు , శ్రీ వీరభద్ర సేవా సమితి బళ్లారి వారు , శ్రీ హనుమాన్ సేవాసమితి గుంతకల్ వారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## రామవరం లో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

**మెట్ట ప్రాంతంలో పామాయిల్ సాగుతో అధిక లాభాలు అందుకోవచ్చు... హార్టికల్చర్ ఆఫీసర్ ఏ శ్రీవల్లి**








**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ,రామవరం గ్రామంలో, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్, పెద్దాపురం వారి ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా పతంజలి ఫుడ్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డి. జి. మ్ ) ఎ.యస్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ చాలా అనుకూలమైన లాభదాయకయమైన పంట అని, యాజమాన్య పద్ధతులు సరైన పద్ధతిలో ఉపయోగించినట్లాయితే అధికాలాభాలు పొందవచ్చు అని తెలిపారు.హార్టికల్చర్ ఆఫీసర్ ఎ శ్రీవల్లి ఆయిల్ పామ్ సాగు పై ప్రభుత్వ ఇస్తున్న మొక్క రాయితీలు, డ్రిప్ సబ్సిడీ, అంతర పంటలు గురించి వివరించడం జరిగింది.తరువాత టెక్నికల్ ఫీల్డ్ ఆఫీసర్ సి.హెచ్ దుర్గా ప్రసాద్ ఆయిల్ పామ్ లోని యాజమాన్యం, యంత్రికరణ పద్ధతులు,చీడ పీడలు,తెగుళ్ళు,మల్చించ్, గెలల నాణ్యత, పెర్టిగేషన్ తదితర విషయాలపై అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం క్రమానికి దబార్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ అప్పలరాజు పిప్పల్ల సాగు గురించి తెలపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు,డి.మ్ వై శ్రీనివాస్,క్లస్టర్ ఆఫీసర్ జె చక్రబాబు, క్లస్టర్ ఇంచార్జ్ కె రామకృష్ణ , సూపెర్వైసర్ జి తమ్మారావు, పి.శివ, ఆర్. గణేష్ , వి రాజా, మరియు ఇతరులు పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ చల్లా వారి ముద్దుల మనవడు కి తిరుమల లో పుట్టు వెంట్రుకలు మొక్కు చెల్లింపు

**ఆలమూరు, ఫిబ్రవరి 27(అఖండ భూమి న్యూస్):**పుట్టు వెంట్రుకలను సాధారణంగా బిడ్డ పుట్టిన మొదటి సంవత్సరంలోపు తీయడం మంచిదని శాస్త్రం చెబుతోంది.మంచి ముహూర్తాలు ఉత్తరాయణ కాలంలో (జనవరి-జూన్ మధ్య) చేయడం శ్రేష్ఠం. బుధ, గురువారాల్లో పుట్టు వెంట్రుకలు మొక్కు చెల్లింపు చాలా మంచిది.తిరుమలలో పుట్టు వెంట్రుకలు మొక్కు చెల్లించడం ఒక శుభ సంకేతం. డాక్టర్ చల్లా వారి మనవడికి ఇది ఒక మహా భాగ్యం. తిరుమలేశ్వరుడు ఆ శిశువును ప్రసన్నంగా చూస్తాడని ఆశిద్దాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, వాణి దంపతుల ముద్దుల మనవడు, చల్లా సుధీర్ కుమార్, ఆశ దంపతుల కుమారుడు మాస్టర్ జస్విక్ ప్రనయ్ కి తిరుమలలో పుట్టు వెంట్రుకలు మొక్కు గురువారం చెల్లింపు జరిగింది. ఈ సందర్భంగా, తిరుమలేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంలో పుట్టు వెంట్రుకలు మొక్కు చెల్లించడం ఒక శుభ సంకేతంగా భావిస్తారు.ఈ శుభకార్యక్రమంలో తణుకు వేదనిధి బ్యాంక్ చైర్మన్ గడుగొయ్యల వివేకనందస్వామి దంపతులు,ఎండి గడుగొయ్యల మణితేజ దంపతులు,ప్రముఖ రియల్టర్ గౌతు సుబ్రమణ్యం (నాగు) దంపతులు, గౌతు అశోక్ బాబు,చల్లా నానాజీ దంపతులు,చల్లా భూషణం దంపతులు,వాసిరెడ్డి జగన్నాధం,లొల్ల వెంకటేశ్వరరావు దంపతులు,మీగడ సూరిబాబు, గౌతు చక్రం,రాహల్, ముస్లి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరు తిరునాళ్లకు వెళ్లే భక్తులకు పులిహోర మజ్జిగ ప్రసాదం పంపిణీ చేసిన నీలాద్రి రావు పేట గ్రామ టిడిపి అధ్యక్షులు కురుకూరి వీర వెంకట చౌదరి



**కాకినాడ జిల్లా గండేపల్లి ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం తాళ్లూరు జి య్యాన్న తిరునాళ్లకు వెళ్లే భక్తులకు నీలాద్రి రావు పేట గాంధీ బొమ్మ సెంటర్లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కురుకూరి వీర వెంకట చౌదరి ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, మజ్జిగ, ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కురుకురి వీర వెంకట చౌదరి మాట్లాడుతూ మా అభిమాన నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు ఆశీస్సులతో తాళ్లూరు తిరునాళ్లకు వెళ్లే భక్తులకు పులిహోర, మజ్జిగ, ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దారబల్ల శివ గోవిందు, కురుకూరి రమేష్, గండేపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు కారుకొండ శ్రీనివాస్, కందుల భద్రరావు, కందుల బజ్జిన్నారాయణ, కందుల సత్యనారాయణ, జలతారపు కృష్ణ, కట్టు అప్పారావు, మేడిశెట్టి నాగు, రో0గలి శ్రీను, యడల వెంకన్న, నక్క వెంకన్న, కంచుమర్తి ప్రకాష్, కంచుమర్తి గోపాలకృష్ణ, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనన్నీ పరిశీలించిన టిడిపి బీసి సంఘ మండల అధ్యక్షుడు నల్లబోతుల చిన్న సుబ్బారావు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన తెలుగుదేశం పార్టీ బీసీ సంఘ మండల అధ్యక్షుడు నల్లబోతుల చిన్న సుబ్బారావు.

## జనసేన సభ్యుత్వ నమోదుతో రూ. 5 లక్షల ప్రమాద బీమా



**ఆలమూరు, ఫిబ్రవరి 27(అఖండ భూమి న్యూస్):** జనసేన ఉద్యమి సభ్యత్వ కార్యక్రమం ఈనెల 26 నుంచి ప్రారంభమైందని ఆ పార్టీ మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య తెలిపారు. ఆలమురు మండలం చొప్పెల్ల గ్రామంలో పార్టీ నియమించిన సాధక్ లు నాయకులతో శుక్రవారం సభ్యత్య కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త తరం యువకులను నాయకులుగా తయారు చేయటానికి జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ సభ్యత్వ రుసుమును రూ.400 కు తగ్గించారని, సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పార్టీలో సభ్యులుగా చేర్చుకోవడంతో పాటు వాళ్ళ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ మహత్తర బీమా సౌకర్యం కల్పించడం పవన్ కళ్యాణ్ ముందు చూపుకు నిదర్శనమన్నారు.మండలంలోని ఆయా గ్రామాలలో ఎంపిక చేసిన సాధక్ లు,నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతారన్నారు. ఆసక్తిగల వారంతా వాలంటీర్లను సంప్రదించి సభ్యత్వ నమోదు చేయించుకోవాలని,ఈ అవకాశాన్ని మండలంలోని జనసేన అభిమానులు, జనసైనికులు,యువకులు,వీర మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూరపురెడ్డి సత్య కోరారు.

## ఆలమూరులో స్వచ్ఛాంధ్రకు మరో ముందడుగు,త్వరలో ఎమ్మెల్యే బండారు చేతుల మీదుగా స్వచ్ఛరధం ప్రారంభం




**ఆలమూరు, ఫిబ్రవరి 27(అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఆలమూరు మండలానికి ప్రత్యేకంగా సిద్ధం చేసిన స్వచ్ఛరధం త్వరలో ప్రారంభం కానుందని ఎంపీడీవో ఎ రాజు శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ స్వచ్ఛరధాన్ని స్థానిక శాసన సభ్యులు బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి వద్ద నుంచి పొడి చెత్తను సేకరించేందుకు ప్రత్యేకంగా ఈ స్వచ్ఛరధాన్ని వినియోగించనున్నట్లు చెప్పారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్త వర్గీకరణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రత్యేకంగా ఇంటి వద్ద సేకరించిన పొడి చెత్తకు బదులుగా ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించే వినూత్న విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా ప్రజల్లో చెత్త వర్గీకరణపై చైతన్యం పెరగడమే కాకుండా గ్రామాలు పరిశుభ్రతలో ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.స్వచ్ఛరధం ప్రారంభంతో మండలంలో పరిశుభ్రత కార్యక్రమాలకు మరింత ఊపందుతుందని, ప్రతి కుటుంబం స్వచ్ఛత బాధ్యతను తీసుకోవాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు, సర్పంచులు, వార్డు సభ్యులు, సిబ్బంది అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# గత నాలుగు సంవత్సరాలుగా రంజాన్ సందర్భంగా 300 మందికి అన్నదానం

### షేక్ షేక్షావలి సేవా స్ఫూర్తి ప్రశంసనీయం

### సేఫ్టీ డ్రైవర్స్,స్టేట్ హ్యూమన్, వైఎస్సార్ పార్టీ కార్మిక విభాగమైన టి యు సి అధ్యక్షుడిగా బాధ్యతలు




**పెద్ద దోర్నాల ఫిబ్రవరి 26 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మండలానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు షేక్ షేక్షావలి గత నాలుగు సంవత్సరాలుగా పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సేఫ్టీ డ్రైవర్స్ సంఘం అధ్యక్షుడిగా, స్టేట్ హ్యూమన్ రైట్స్ కార్యకర్తగా మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక విభాగమైన టి యు సి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన సమాజ సేవలో చురుకుగా పాల్గొంటున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 300 మందికి పైగా ఆర్థికంగా బలహీన వర్గాలకు స్వయంగా ముందుండి భోజనాన్ని ఏర్పాటు చేసి పంపిణీ చేస్తున్నారు. రంజాన్ మాసం ఆత్మస్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు షేక్షావలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వారి బృంద సభ్యులు కూడా సమాన ఉత్సాహంతో పాల్గొని ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహించారు. భోజన పంపిణీ కార్యక్రమం శాంతియుతంగా సాగి, లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు, నాయకులు షేక్షావలి గారి సేవలను అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. పెద్ద దోర్నాల ప్రాంతంలో గత నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమం సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తూ యువతకు స్ఫూర్తిగా మారుతోంది.

# కుల దురాహంకార దాడులను ఖండించండి

### ఘటనకు బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షించాలి....

### సిపిఎం మండల కార్యదర్శి బిక్షం డిమాండ్....



**ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** నాగర్ కర్నూలు జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర గ్రామంలో ఇటీవల జరిగిన మల్లన్న జాతరలో కుల వివక్షత కారణంగా రజక సామాజిక వర్గంపై జరిగిన దాడిని ప్రజాస్వామిక వాదులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని కూరెళ్ల గ్రామంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచిన నేటికీ దేశంలో ఎక్కువ, తక్కువ కులాలంటూ వివక్ష కొనసాగడం అత్యంత దుర్మార్గమని అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న ఆలయంలోకి టికెట్ లేకుండా ప్రవేశించారనే కారణంతో చాకలి సామాజిక వర్గంపై కుల దురహంకారులు దాడి చేసి రెండు నెలల ప్రతిపాప ప్రాణాలు కోల్పోవడానికి కారణం అయ్యారని అన్నారు. పసిపాప మరణానికి కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితులు, బీసీలు, వెనకబడిన వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడులు ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటనలను అన్ని వర్గాల ప్రజలు ఖండిస్తున్నప్పటికీ, ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి, బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ సిపిఎం పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, నాయకులు కొత్తూరు నవీన్, కూరెళ్ల నాగయ్య, నార్కట్ పల్లి మల్లయ్య, నరేష్, హనుమాన్, దీపక్, సుమన్, అనిల్, బిసాల్, రాజబాబు, సునీత, పొన్నం అండాలు, వనం బతుకమ్మ, పొన్నం సునీత, హార్దిక్, తదితరులు పాల్గొన్నారు...

## గ్రామాభివృద్ధికి వార్డు సభ్యులే శక్తి

### గండీడ్ రైతు వేదికలో ఘనంగా శిక్షణా శిబిరం -- ధృవపత్రాల ప్రదానం




**గండీడ్, ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్ ):** గ్రామాల పురోగతికి వార్డు సభ్యులే అసలైన బలమని స్పష్టం చేస్తూ గండీడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామ పంచాయతీ పరిపాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చాలనే ఉద్దేశంతో ఈ సామర్థ్య వృద్ధి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణలో పాల్గొన్నారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా లోపాలు, పారిశుధ్య సమస్యలు, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, పచ్చదనం పెంపు వంటి అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. ప్రజా అవసరాలను గుర్తించి ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టే విధానాన్ని అధికారులు వివరించారు. గ్రామ సభల నిర్వహణలో పారదర్శకత, అభివృద్ధి పనుల ప్రతిపాదనల రూపకల్పన, నిధుల వినియోగంలో జాగ్రత్తలు, లెక్కల నిర్వహణలో బాధ్యత వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుని చేరేలా వార్డు సభ్యులు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. "ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించడం వార్డు సభ్యుల ధర్మం. గ్రామాభివృద్ధి కేవలం నిధులతో కాకుండా నిబద్ధతతో కూడిన నాయకత్వంతో సాధ్యమవుతుంది" అని అధికారులు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల మధ్య సమన్వయం పెరిగితేనే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. శిక్షణా కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వార్డు సభ్యులకు ధృవపత్రాలు అందజేశారు. అతిథులను పూలదండలతో సత్కరించారు. శిక్షణతో గ్రామాల రూపురేఖలు మారాలని పాల్గొన్న సభ్యులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్



**తుర్కపల్లి ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం నాడు గ్రామ సర్పంచ్ సన్నాయిల రఘు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మెనూ ప్రకారం పాలు, గుడ్లు, పౌష్టికాహారం అందుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లలకు సమయానుకూలంగా పోషక పదార్థాలను అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలయ్య, వార్డు సభ్యులు సత్యనారాయణ, సురేష్ గౌడ్, లత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు, ఆయ, తదితరులు పాల్గొన్నారు....

## డాక్టర్ విజయ్ కుమార్ ను కలిసిన ఉపేందర్



**ఆలేరు ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని సుప్రజా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ ను శుక్రవారం నాడు గౌడ సంఘం నాయకులు మొరిగాడి ఉపేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ గౌడ్ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా అభినందించారు. సామాజిక వర్గానికి చెందిన 70 మంది గీతా కార్మికులు తాటి చెట్టు పైనుండి పడిన వారికి ఉచితంగా చికిత్స అందించడం అభినందనీయమని అన్నారు. ఈ చికిత్స దాదాపు మూడు కోట్ల వరకు ఉచితంగా చేయడం గొప్ప విషయం అని చెప్పారు. డాక్టర్ విజయ్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని మరింత మంది సేవా దృక్పథంలోకి రావాలని పిలుపునిచ్చారు....

## నవాబ్‌పేట్‌లో వార్డు సభ్యుల తొలి దశ శిక్షణ ముగింపు

### గ్రామాభివృద్ధి దిశగా బాధ్యతాయుత పాలనపై స్పష్టమైన దిశానిర్దేశం




**నవాబ్‌పేట్, ఫిబ్రవరి 27. అఖండ భూమి న్యూస్ :** నవాబ్‌పేట్ మండలంలోని ఎంపీపీ కార్యాలయంలో వార్డు సభ్యుల తొలి దశ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణలో చురుకుగా పాల్గొన్నారు. గ్రామస్థాయి పాలనలో వార్డు సభ్యుల పాత్ర, బాధ్యతలు, హక్కులు, అధికారాల వినియోగం, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, నిధుల వినియోగంలో పారదర్శకత వంటి అంశాలపై అధికారులు సవివరంగా అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టడం, గ్రామ సభలను సమర్థంగా నిర్వహించడం, ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు, గ్రామపంచాయతీ కార్యనిర్వహణ విధానం, రికార్డు నిర్వహణ, సామాజిక బాధ్యత వంటి అంశాలపై నిపుణులు మార్గనిర్దేశం చేశారు. శిక్షణ ద్వారా గ్రామ స్థాయిలో సమర్థవంతమైన పరిపాలనకు అవసరమైన జ్ఞానం వార్డు సభ్యులకు అందిందని అధికారులు పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను వినిపించుకుని పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం సమిష్టిగా పని చేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. చివరి రోజు కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని శిక్షణ విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని దశల్లో శిక్షణలు నిర్వహించి ప్రజాప్రతినిధుల సామర్థ్యాన్ని మరింత పెంపొందిస్తామని వెల్లడించారు.

## ప్లాస్టిక్ నివారించడమే భవిష్యత్ తరాలు సైతం ముందుండాలి

### శ్రీ సరస్వతీ విద్యాలయం ప్రదర్శన భేష్..

### దోమకొండ సర్పంచ్. ఐరిని నర్సయ్య



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** ప్లాస్టిక్ నివారణ గేయంగా రారున్న భవిష్యత్ తరాలకు ప్లాస్టిక్ నిషేధించడమే ధ్యేయంగా పనిచేయాలని దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య అన్నారు. ప్లాస్టిక్ అనర్థాలను శుక్రవారం వివరిస్తూ శ్రీ సరస్వతీ విద్యాలయం విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శన చాలా బాగుందని అన్నారు. దోమకొండ మండల కేంద్రం లో శుక్రవారం గ్రామ పంచాయతీ భవనం ముందు చౌరస్తా లో శ్రీ సరస్వతీ విద్యాలయం విద్యార్థులు ప్లాస్టిక్ నివారణ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. నృత్య ప్రదర్శన ద్వారా ప్లాస్టిక్ వల్ల వచ్చే సమస్యలు, వ్యాధులను తమ ప్రదర్శన లో చాలా చక్కగా వివరించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఆయన హాజరై మాట్లాడుతూ.... ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణం లో విద్యార్థులు, ప్రజలది ప్రధాన పాత్ర అన్నారు. ఒక్కసారే వాడి పడేసే ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వాడొద్దన్నారు.ప్లాస్టిక్ వాట్లిలో వేడి వస్తువులు పోయటం వల్ల అది విషపూరితం అవుతుందన్నారు. కాన్సర్ లాంటి మహమ్మారి వ్యాధుల పాలయ్యే అవకాశం ఉంద న్నారు.కూరగాయల మార్కెట్ వెళ్లేప్పుడు బట్ట సంచులను, నాన్వెజ్ మార్కెట్ వెళ్లేప్పుడు స్టీల్ బాక్స్ లు ఉపయోగించాలన్నారు. తమ వంతు బాధ్యత గా పాఠశాల వారు ఇలాంటి అవగాహన కార్యక్రమాన్ని ఎంచుకోవడం అభినందనీయం అన్నారు.ప్లాస్టిక్ నివారణ పై త్వరలో దోమకొండ లోని వ్యాపారస్తులతో ఒక సమావేశం నిర్వహిస్తామన్నారు. ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, కరెస్పాండంట్ మధుసూదన్ జోషి, గ్రామ కార్యదర్శి, వార్డ్ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## ఏకాదశి నగర సంకీర్తన....



**రాజపేట ఫిబ్రవరి 27.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం నాడు నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పలు ఆలయాలను దర్శనం చేసుకుంటూ, హరే రామ నామ జపంతో భక్తులు భజనలు చేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ బావా నంద స్వామి వారి ఆశీస్సులతో ఆదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శ్రీరామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో, రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. ఆలయంలో దీపారాధన, సకల దేవతామూర్తుల దర్శనాల అనంతరం నగర సంకీర్తన నిర్వహించి, బావా నంద హస్తకాన్ని సామూహికంగా పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో జై శ్రీమన్నారాయణ భక్తబృందం సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు జగదాంబ, నాళ్ల పద్మ, పరమేశ్వరి, చామకూర అరుణ, పెంట రజిత, బిర్రు భాగ్యలక్ష్మి, భోగ లత, బిర్రు శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, కోనూరు బిక్షపతి, గౌటె బాలరాజు, నాళ్ళ శేఖర్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొని సార్ద త్రి శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా భక్తులు చెప్పారు.

అఖండ భూమి
శనివారం 28-02-2026

# చరఖాను తిప్పి నూలు వడికిన బీర్ల







**ఆలేరు ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధులు, మహాత్మా గాంధీ స్వదేశీ ఉద్యమంలో భాగంగా దేశీయ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు నూలు రాట్నం చరఖాను వడికిన స్ఫూర్తిని నేటి తరానికి చేరవేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు కొనసాగిస్తోందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం నాడు వికారాబాద్ లో కొనసాగుతున్న ఉభయ తెలుగు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం శుక్రవారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన సహచర డీసీసీ అధ్యక్షులతో కలిసి చరఖాను తిప్పి, పత్తి నుండి దారం తయారు చేస్తూ, స్వదేశీ భావాన్ని ప్రతిబింబించారు. అనంతరం స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను చీపురు పట్టి ఊడ్చి శుభ్రం చేశారు. (మన పనులు మనమే చేసుకోవాలి అనే సందేశంతో) భోజనం అనంతరం తిన్న ప్లేట్లను స్వయంగా కడిగి ఆదర్శంగా నిలిచారు. నేతన్నలపై తనకున్న అభిమానాన్ని ఈ చర్యల ద్వారా బీర్ల అయిలయ్య చాటుకున్నారు. నియోజకవర్గంలోని నేతన్నల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో ఆయా ప్రాంతంలో ప్రజలు కూడా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా ముందుకు పోదాం

ముున్సిపల్ చైర్మన్ బాలమణి పిలుపు....



**ఆలేరు ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా ముందుకు పోదామని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమని భాస్కర్ ప్రజలను కోరారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ఆమె మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం నుండి రాజకీయాలకు అతీతంగా పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం పరస్పర సహకారంతో ముందుకు పోదామని సూచించారు. పట్టణ అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలతో పాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు సైతం సహకరించాలని కోరారు. పట్టణంలోని అనేక వీధులలో సరైన మురుగు కాలువల నిర్మాణం, విద్యుత్ విధి దీపాలు, రోడ్డు మార్గాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి చేసి, ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలోని అన్ని వార్డులలోని ప్రజల ఇబ్బందులను తొలగించడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం, ఆర్యవైశ్య సంఘం నాయకులు పసుపునూరి వీరేశం, చోల్లేటి ప్రకాష్, సముద్రాల శ్రీనివాస్, చొల్లేటి రాజేశ్వరరావు, సముద్రాల రవి, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు....

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కేంద్రాన్ని వెంటనే పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలి

బిఆర్ఎస్ నాయకుల డిమాండ్...





**ఆలేరు ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో 20 లక్షల రూపాయలతో వీధి వ్యాపారులు, కూరగాయల మార్కెట్, షిఫ్ట్ మార్కెట్ కోసం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయిందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం నాడు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నిధులను మంజూరు చేయకుండా, భవన నిర్మాణం పూర్తికాకుండా అభివృద్ధికి అడ్డుపడడం వల్లనే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం అసంపూర్తిగా మిగిలిపోయి, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని అన్నారు. ఈ నిర్మాణం పక్కనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో ఉండడం వలన విద్యార్థులు, సమీపంలోని మార్కండేయ కాలనీ వాసులు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణం బాధ్యతలను తీసుకొని పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. లేకుంటే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణం కోసం రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు....

# మంత్రి వెంకట్ రెడ్డిని కలిసిన నూతన కలెక్టర్



**భువనగిరి ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గారు పదవీ బాధ్యతలు చేపట్టిన అనురాగ్ జయంతి శుక్రవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నూతన కలెక్టర్కు పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తానని ఈ సందర్భంగా కలెక్టర్కు మంత్రి హామీ ఇచ్చారు.

# తగ్గిన బ్రహ్మోత్సవ వైభవం



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు గతంలో ఎంతో వైభవంగా జరిగేవని భక్తులు తెలిపారు. వైభవం అంటే హంగులు, ఆర్భాటాలే కాకుండా భక్తుల రాక అధికంగా ఉండేది. స్వామివారి బ్రహ్మోత్సవాలు అనగానే గతంలో సమీపంలోని జిల్లాల నుండి భక్తులు తండోపతండాలుగా కాలినడక, ఎడ్లబండ్లు, బస్సుల ద్వారా వేలాదిమంది స్వామివారి కళ్యాణానికి, రథోత్సవానికి తరలివచ్చి స్వామివారిని సేవించి, తరించేవారు. ఒకప్పుడు సామాన్యుల దేవునిగా పేరుపొందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు నేడు ధనవంతుల దేవుడిగా అధికారులు మార్చేశారని ఆరోపించారు. స్వామివారి కళ్యాణానికి సామాన్య భక్తులు వచ్చి, చూసి ధరించే వారిని గుర్తు చేశారు. ప్రస్తుతం జరిగిన కళ్యాణానికి వీఐపీలు, వివిధ పాసులు ఉన్న వారికి మాత్రమే అధికారులు అనుమతించడం దురదృష్టకరమని అన్నారు. సామాన్య భక్తులకు ఎల్ఈడి స్క్రీన్ లే దిక్కాయాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామివారి రథోత్సవానికి వివిధ జిల్లాల నుండి, రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుండి తండు తండాలుగా గతంలో వచ్చేవారని చెప్పారు. ప్రస్తుత వైఫల్యానికి అధికారుల నిర్లక్ష్యమా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రథోత్సవానికి భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిందని తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో ఆధ్యాత్మిక భావం తగ్గినట్లు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే విఐపి ల సేవలకు మాత్రమే పరిమితం కాకుండా సామాన్య భక్తులపై దృష్టి సారిస్తే, బ్రహ్మోత్సవాలకు మరింత శోభ సంతరించుకుంటుందని చెప్పారు.

# ఉపాధ్యాయుల మనోస్థైర్యం దెబ్బతినేలా ఆకునూరి మురళి నివేదిక.ఖండించిన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నిన్న సమర్పించిన తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ నివేదికలో కొన్ని సానుకూల అంశాలున్నప్పటికీ, స్థూలంగా చూసినట్లయితే విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా ఉన్నదని.టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం తీవ్రంగా ఖండించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహింపబడుతున్నటువంటి విద్యాసంస్థలను బలోపేతం చేసి మౌలిక సౌకర్యాలు కల్పించి, సరిపడా ఉపాధ్యాయులను నియమించాల్సి ఉండగా, మరొక కొత్త విధానాన్ని తీసుకొని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో మండలానికి రెండు మూడు పాఠశాలను 1500 మంది విద్యార్థులతో నెలకొల్పాలని చూస్తుందని అన్నారు. ఆ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించాలని, అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని సంవత్సరానికి 100 పాఠశాలలు నిర్మించుకుంటూ పోతే ప్రస్తుతం ఉన్న సాధారణ పాఠశాలలు ఏమి కావాలి అన్నారు. అదే సమయంలో ఆ పాఠశాలకు ఉపాధ్యాయులను ఎలా రిక్రూట్ చేస్తారో చెప్పలేదు. తండాలు మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలలను మూసివేసే దిశగా ఆయన సిఫార్సులు ఉన్నాయి. దీనివల్ల పేద బడుగు బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ఇంకొక ప్రధానమైన విషయం ఏమిటంటే ఉపాధ్యాయులపై తనకున్న అక్కస్సు రిపోర్టులో వెళ్ళగక్కారు. ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయని వీటిని హేతుబద్ధీకరించాలని ఆయన అనడం పూర్తిగా హాస్యాస్పదంగా ఉందన్నారు. వేతనాలు ఏ విధంగా నిర్ణయిస్తారు వేతన సంవత్సర ద్వారా శాస్త్రీయంగా అనేక కొలమానాలను పరిశీలించి, ద్రవ్యోల్బణం, వినియోగదారుల సూచి, మొదలగు అంశాల ద్వారా హేతుబద్ధంగా సిఫార్సు చేస్తారు. ప్రభుత్వాల నిర్వాకం వల్ల ఇప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు నాలుగు పిఆర్సీలు ఉద్యోగ ఉపాధ్యాయులు నష్టపోయారు అన్నారు. ఇదంతా పక్కకు పెట్టి కేవలం ఉపాధ్యాయులనే వేతనాలు ఎక్కువగా ఉన్నాయని చూపించి సమాజం దృష్టిలో ఉపాధ్యాయులను పలుచన చేయడం తప్ప మరొకటి కాదు అని చెప్పి భావిస్తున్నాం అన్నారు. ఇక ఉపాధ్యాయుల పదోన్నతుల విషయమై ఇప్పటికే ఒక ఎస్జీటీ ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ పొందడానికి 20 30 సంవత్సరాలు వేచి చూడాల్సిన పరిస్థితి అయినప్పటికీ తన మొత్తం సర్వీసులో ఒక ప్రమోషన్ కూడా పొందకుండా పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు ఎందరో ఉమ్మడి సర్వీస్ రూల్స్ పరిష్కారం కాకపోవడం మూలాన పర్యవేక్షక పోస్టులన్నీ ఇన్చార్జిలమయం అయినట్లు తెలిపారు. పదోన్నతులు పొందలేని పరిస్థితి నెలకొని ఉన్నది. ఇవన్నీ పట్టించుకోకుండా ఏకపక్షంగా సిఫార్సులు చేయడం ఆకునూరి మురళి సంకుచిత స్వభావానికి నిదర్శనం కనిపిస్తున్నది అని అన్నారు. ఆకునూరి మురళి సిఫార్సులను వ్యతిరేకిస్తూ కలిసిచ్చే సంఘాలను కలుపుకొని ఈ సిఫార్సులకు వ్యతిరేకంగా ఉద్యమం నిర్మించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. టి పి టి ఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ భావిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల లింగం.ప్రధాన కార్యదర్శిసిహెచ్ శ్రీనివాస్ రెడ్డిలు ఉన్నారు.

# బెల్లంపల్లిలో ఘనంగా మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**బెల్లంపల్లి ఫిబ్రవరి 27(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని డా:బీఆర్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో శుక్రవారం మాదిగ హక్కుల దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శి అకునూరి రాజ్ కుమార్,జిల్లా అధికార ప్రతినిధి గోగర్ల శేఖర్ ల ఆధ్వర్యంలో మాదిగ హక్కుల దండోరా 6వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు ముఖ్య అతిథిగా హాజరయ్యి దండోరా జెండాను ఆవిష్కరించిన అనంతరం అయన మాట్లాడుతూ...మాదిగ హక్కుల దండోరా 5 వసంతాలు పూర్తి చేసుకుని 6వ వసంతంలోకి అడుగుతున్న సుభ సందర్భంగా యావత్ మాదిగ కుల బాందవులకు అయన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.ముఖ్యంగా మాదిగల న్యాయమైన ఎస్సి వర్గీకరణ డిమాండ్ తో ఏర్పడిన దండోరా ఉద్యమం సుదీర్ఘంగా మూడు దశాబ్దాలుగా గల్లి నుండి డిల్లీ వరకు వివిధ రూపాల్లో నిర్విరామంగా పోరాటాలు చేశామన్నారు.ఆనాటి ప్రత్యేక పరిస్థితుల్లో 2021 ఫిబ్రవరి 27న మాదిగ హక్కుల దండోరా నూతన సంఘాన్ని స్థాపించడం జరిగిందన్నారు. మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావం నుండి మా ఎస్సి వర్గీకరణ పోరాటాన్ని మరింత ఉధృతం చేసి ఉద్యమించడంతో పాటు ఎందరో మాదిగ పోరాట యోధులు అమరత్వంతో 2024 మన మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సి వర్గీకరణను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ద్వారా సాధించుకోవడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలో దేశంలో దళిత బహుజనుల మీద జరుగుతున్న హత్యలు,అత్యాచారాలు,కుల వివక్ష కు వ్యతిరేకంగా మాదిగ హక్కుల దండోరా పోరాడుతుందని అన్నారు.ముఖ్యంగా దళితుల హక్కుల కోసం ఆత్మ గౌరవం కోసం శక్తి వంచన లేకుండా పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగపిండి గంగాధర్ సీనియర్ రాష్ట్ర నాయకులు,గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కుశనపల్లి నారాయణ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఆకునూరి రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి,గోగర్ల శేఖర్ జిల్లా అధికార ప్రతినిధి,గోగర్ల రమేష్ జిల్లా కార్యదర్శి, కళ్లేపల్లి నవీన్ నియోజక వర్గ అధ్యక్షుడు, సాంగే సారయ్య పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్,వేముల మల్లేష్ పట్టణ కోశాధికారి,నాతరి భీమయ్య పట్టణ సీనియర్ నాయకులు, సుంకు ఐలయ్య పట్టణ కార్యదర్శి, పల్లె రమేష్ పట్టణ సీనియర్ నాయకులు,అంబాల రాజు పట్టణ సీనియర్ నాయకులు, గద్దల కుమార్ పట్టణ యువ సేన సీనియర్ నాయకులు,కాంపల్లి సతీష్ పట్టణ సీనియర్ నాయకులు, ఆరేపల్లి కృష్ణ,చిలుముల మహేందర్, కన్నూరి సమ్మయ్య,గోగర్ల రాజ్ కుమార్, గోలేటి అరుణ్ కుమార్,చిలుముల నవీన్,నక్క ప్రభాకర్,ఆయిల్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు విశ్వవిద్యాలయంలో ప్రజావాణి పిర్యాదుల నోడల్ ఆఫీసర్గా డాక్టర్ ఎస్. రవికుమార్ నియామకం




**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** విశ్వవిద్యాలయ పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థకు మరింత బలం చేకూర్చే దిశగా పాలమూరు విశ్వవిద్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగాధిపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రవికుమార్‌ను ప్రజావాణి పిర్యాదుల నోడల్ ఆఫీసర్గా నియమిస్తూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఎదుర్కొనే సమస్యలు, పరిపాలనాపరమైన వినతులు, ఫిర్యాదులను సమగ్రంగా స్వీకరించి, సంబంధిత విభాగాలకు వెంటనే పంపించి, నిర్దిష్ట గడువులో పరిష్కారం చూపే బాధ్యతలను నోడల్ ఆఫీసర్ నిర్వర్తించనున్నారు. ప్రజావాణి వ్యవస్థను మరింత చురుకుగా, స్పందనాత్మకంగా మార్చడం ఈ నియామక లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. డాక్టర్ రవికుమార్ గతంలో కూడా అకడమిక్ మరియు పరిపాలనా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన అనుభవం కలిగినవారని, ఆయన నాయకత్వంలో ప్రజావాణి వ్యవస్థ మరింత సక్రమంగా అమలవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక మానిటరింగ్ విధానం అమలు చేయనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా డాక్టర్ శేకుంటి రవికుమార్‌ను పలువురు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పుష్పగుచ్ఛాలు, పూలమొక్కలు అందజేసి అభినందించారు. నూతన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి, విశ్వవిద్యాలయ పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని రవికుమార్ తెలిపారు. విద్యా ప్రమాణాలతో పాటు పరిపాలనా వ్యవస్థలోనూ విశ్వాసం పెంపొందించడం పాలమూరు విశ్వవిద్యాలయ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.

# సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు గడువును పెంచాలి



**బెల్లంపల్లి ఫిబ్రవరి 27(అఖండ భూమి న్యూస్):** సీ సీ ఐ ద్వారా పత్తి కొనుగోలు గడువు పెంచాలని,ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొండూ బానేష్ మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లాలో వేల ఎకరాల్లోనే నిలిచిన పత్తి పంట కొనుగోళ్ళు ఆపితే దళారుల రాజ్యం పాలవుతుందని,పత్తి కొనుగోలు ప్రక్రియను మార్చి నెల చివరిదాకా కొనుగోలు సాగించాలని లేకుంటే పత్తి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతారని, జిల్లాలో ఇప్పటికి 40% పత్తి రైతుల ఇండ్లలోనే నిల్వలు గా ఉందని వర్షాల కారణంగా,కూలీల కొరతతో పాటు రవాణా సమస్యల వల్ల పత్తి మొత్తం కొనుగోలు కేంద్రాలకు తరలించక పోయారని అధిక వర్షాలతో పత్తి ఉత్పత్తి ఆలస్యంగా జరిగిందని ఇప్పటికీ చేనులలో పత్తి ఉందని ఇలాంటి పరిస్థితుల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలను నిలిపివేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని కొనుగోలు కేంద్రాలు మూసివేస్తే ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలు చెప్పి రైతులను దోచుకునే అవకాశం ఉందని,ఇప్పటికే కొందరు వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువ కు పత్తి కొనుగోలు చేస్తున్నారని,పత్తి పండించడానికి రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారని,సరైన ధర రాకపోతే అప్పుల బారిన పడే ప్రమాదం ఉందని రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కోతలు విధించకుండా పత్తి కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలని ఏదైనా సమస్య ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించుకొని మార్చి చివరి వరకు సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు గడువును పెంచాలని ఆయన డిమాండ్ చేశారు...

# ముగిసిన స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు



**రాజపేట ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రేణిగుంట గ్రామ శివారులోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన సేవ కాలం నివేదన, తీర్థ ప్రసాద గోష్టి శాంతి పాఠం, చతుస్థానార్చన, శ్రీ సుదర్శన నరసింహ ద్వారా బలిహరణ, పూర్ణహుతి, మూర్తి కుంభ ఉత్వాసన, అష్టోత్తర శత కలశ స్థాపనం, మూర్తి కుంభ ప్రోక్షణ, చక్రస్నానం, నివేదిత మంగళ శాసనం, తీర్థ ప్రసాద గోష్టి విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం దేవత ద్వాసనం, ద్వాదశి ఆరాధన, శ్రీ పుష్పయాగం సతహారణ, ధ్వజ అవరోహణ నివేదన మంగళ శాసనం, మహాదాదిశ్వరచనం, రుత్విక్ సన్మానం, తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు చివరి రోజు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రస్తుత సభ్యులు పట్టం రాఘవేందర్ గుప్తా, కూర బద్రీనాథ్ గుప్తా, సూదిరెడ్డి నాగిరెడ్డి, సమ్మెట శ్రీనివాసరావు, ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలు, పచ్చని తోరణాలు, పూలమాలలతో అలంకరించారు....

# హత్యాయత్నం కేసులో ఎనిమిది మంది అరెస్ట్, ఒకరు పరారీ



**బొమ్మలరామారం ఫిబ్రవరి 27.(అఖండభూమి న్యూస్):** ప్రేమ వివాహం చేసుకున్నాడన్న కారణంతో ఓ యువకుడిపై పథకం ప్రకారం హత్యాయత్నానికి పాల్పడిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో చోటుచేసుకుంది. ఈ విషయాన్ని బొమ్మలరామారం ఎస్ఐ బుగ్గ శ్రీశైలం వెల్లడించారు. వివరాలలోకి వెళితే హైదరాబాద్ లోని నేరేడ్‌మెట్‌కు చెందిన సాటల అజయ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామానికి చెందిన యువతితో మూడు రోజుల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. అనంతరం యువతి బంధువులు ఆమెను సర్దిచెప్పి ఫిబ్రవరి 24న రాత్రి రామలింగంపల్లికి తీసుకువచ్చినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం యువతి ఫోన్ ద్వారా అజయ్ కుమార్‌ను రామలింగంపల్లికి రమ్మని పిలిపించి, రామలింగేశ్వర ఫంక్షన్ హాల్ సమీపంలో అతనిపై దాడికి పాల్పడ్డారని చెప్పారు. ముందుగా అజయ్ కుమార్ కళ్లలో కారం చల్లిన అనంతరం కత్తితో ఛాతి, ముఖం, వీపు, పక్కటెముకలు, చేతులపై దాడి చేయడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడని అన్నారు. వెంటనే క్షతగాత్రుడిని హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారని చెప్పారు. బాధితుడి బంధువు ఫిర్యాదు మేరకు బొమ్మలరామారం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 47/2026గా కేసు నమోదు చేసి, భారతీయ న్యాయసంహిత (బి.ఎన్.ఎస్) సెక్షన్లు 62, 109, 191 తీ/ష 190 కింద విచారణ ప్రారంభించామని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎనిమిది మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా, మరొక నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు చెప్పారు....

# నిర్లక్ష్యం ప్రాణాంతకం జాగ్రత్తే రక్షణ

## పరిగిలో రహదారి భద్రత అవగాహన సభ

## జిల్లా పోలీసు అధికారి స్నేహ మెహ్రా హితవు









**పరిగి, ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ప్రాణం అమూల్యమని, రహదారులపై నిర్లక్ష్యం ప్రాణాలను బలితీసుకుంటుందని జిల్లా పోలీసు అధికారి స్నేహ మెహ్రా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపట్టిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా పరిగి పట్టణంలోని శారద గార్డెన్స్‌లో భారీ అవగాహన సభ నిర్వహించారు. కొడంగల్ చౌరస్తా నుంచి సభా స్థలం వరకు ర్యాలీ నిర్వహించి, దీపప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. రహదారి నియమాలను తప్పక పాటించాలి, ప్రాణాలను కాపాడుకోవాలి అనే సందేశాలతో వాహనదారులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాహనదారులకు ఉచిత నేత్ర పరీక్షలు పరిగి ఉపవిభాగ పరిధిలోని రవాణా సంఘాలకు చెందిన వాహనదారులకు ప్రముఖ నేత్ర వైద్యసంస్థ సౌజన్యంతో ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లజోడులు పంపిణీ చేశారు. వాహనదారుల ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే రహదారులు సురక్షితమవుతాయని జిల్లా పోలీసు అధికారి పేర్కొన్నారు.

**ప్రమాదాలకు దారి తీసే కారణాలు**

నిద్రలేమి, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ప్రయాణ సమయంలో చేతి దూరవాణి వినియోగం, రవాణా నియమాలను పట్టించుకోకపోవడం వంటి కారణాల వల్లే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటిస్తే తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలరన్నారు. కంటి చూపులో లోపాలు ఉన్నవారు, ముఖ్యంగా రాత్రివేళల్లో వాహనాలు నడిపేటప్పుడు మరింత జాగ్రత్త వహించాలని, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తల రక్షణ కవచం, నడుం రక్షణ పట్టా తప్పనిసరిగా వినియోగించాలని, వాహనాలపై ప్రతిబింబ పట్టీలు అమర్చాలని సూచించారు.

**ప్రజల భాగస్వామ్యం విశేషం**

ఆటో రిక్షాలు, వ్యక్తిగత కార్లు, ప్రయాణికుల బస్సులు, సరుకు రవాణా వాహనాల యజమానులు, వాహనదారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. జిల్లా అదనపు పోలీసు అధికారి బి. రాములు నాయక్, పట్టణాధ్యక్షుడు వెంకటేష్, ఉపవిభాగ పోలీసు అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటేశ్వరి, వృత్తాధికారి శ్రీనివాస్ రెడ్డి, రవాణా శాఖ అధికారి వీరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థలో నూతన పాలనారంభం

## మేయర్‌గా గుమాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌గా మారేపల్లి సురేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

## అభివృద్ధి, పారదర్శకతే లక్ష్యం --- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపు







**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 27. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థలో నూతన పాలనకు శ్రీకారం చుట్టుతూ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. మేయర్‌గా గుమాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌గా మారేపల్లి సురేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కార్పొరేటర్లు కూడా తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నూతన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. నగరాభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, పరిశుభ్రత, కాలువల నిర్మాణం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. "ప్రజాసేవే పరమావధి కావాలి. అధికారంలో ఉన్నామనే భావన కాకుండా బాధ్యతతో ముందుకు సాగాలి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేయాలని సూచించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్‌పి వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అజ్మత్ అలి, ఐఎన్టీయుసి రాములు యాదవ్, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించడంతో మహబూబ్‌నగర్ నగర అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందా అన్నదే ఇక ప్రధాన పరీక్షగా మారింది.

# మహబూబ్‌నగర్లో రోడ్డు భద్రత గళమెత్తిన విద్యార్థులు

## "అరైవ్ అలైవ్" కార్యక్రమంతో యువతలో చైతన్యం

## హెల్మెట్ -- ట్రాఫిక్ నియమాలే ప్రాణ రక్షకాలు

## ఒక నిర్లక్ష్యం... రెండు కుటుంబాల విషాదం

## జీవితాన్ని కాపాడే జాగ్రత్తలు పాటించండి: ఎస్పీ డి. జానకి








**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 27. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్‌నగర్ పట్టణంలో విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం నింపేందుకు పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏం.వి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సుకు జిల్లా ఎస్పీ డి. జానకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి కర్తవ్యమని స్పష్టం చేశారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం, ముగ్గురు ప్రయాణించడం, అతివేగం, నిర్లక్ష్యంగా నడపడం వంటి ప్రమాదకర అలవాట్ల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల జిల్లాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల దృశ్యాలను ప్రదర్శిస్తూ, వాటి వెనుక ఉన్న నిర్లక్ష్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఒక ప్రమాదం కేవలం ఒక్కరినే కాదు, రెండు కుటుంబాలను శాశ్వత విషాదంలోకి నెట్టేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతలో వాహనం నడపడం ఉత్సాహంగా అనిపించినా, సరైన అవగాహన లేకుండా రోడ్డు మీదకు రావడం ప్రాణాలకు ముప్పు తెస్తుందని హెచ్చరించారు. "మన ప్రాణం ఎంత విలువైనదో, ఎదుటివారి ప్రాణం కూడా అంతే విలువైనది" అని విద్యార్థులకు గుర్తు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని, ప్రతి యువకుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. పద్మావతి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మహబూబ్‌నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిగిలో సుదర్శన యాగం ఘనంగా యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి ఉమా రామ్మోహన్ రెడ్డి దంపతులు



**పరిగి. ఫిబ్రవరి 27. అఖండ భూమి న్యూస్ :** పరిగి పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సుదర్శన యాగం వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో పరిగి శాసనసభ్యులు టి ఉమా రామ్మోహన్ రెడ్డి దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ యాగశాలలో హోమకుండం వద్ద సుదర్శన హోమం నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులు యాగకుండంలో ఆహుతులు సమర్పించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పరిగి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. యాగ కార్యక్రమానికి ముందు ఆలయ ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడంతో కార్యక్రమం భక్తిమయ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, సనాతన సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పరిగి ప్రాంతంలో ఆలయాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై యాగాన్ని విజయవంతం చేశారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య సుదర్శన యాగం ఘనంగా ముగిసింది.

## గొలుగొండ గురుకుల పాఠశాలలో ఘనంగా 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన కార్యక్రమం



**గొలుగొండ ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా ఈగల్ సెల్ అనకాపల్లి ఆధ్వర్యంలో ఐ జి పి రవికృష్ణ ఆదేశాల మేరకు గొలుగొండ మండలంలోని డ్రా. బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. కోటేశ్వరరావు, ఈగల్ సెల్ సభ్యుడు ఎస్. రామకోటి మాట్లాడుతూ డ్రగ్స్ దుర్వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలు, గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల భవిష్యత్ జీవితం ఎలా నాశనం అవుతుందో విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే నేరప్రవృత్తిలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలపై సమాచారం ఉంటే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అలాగే ఎన్డిపిఎస్ చట్టాలు, సైబర్ క్రైమ్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేయించి 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎస్ఐ పి. రామారావు, ఈగల్ సెల్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## భువనగిరి ఎంపీ చామల....





**జనగామ ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బాల్యవివాహాల విముక్తి రథాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలుతో బాలికల విద్య, ఆరోగ్యానికి గుడ్డలు పెట్టుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వలన వారి భవిష్యత్తు అంధకారము అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల నిర్మూలన ద్వారా జరిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

# అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి

## రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ డిమాండ్....



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** అమెరికాతో భారతదేశం చేసుకున్న స్వేచ్ఛ, వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ అనంతరం ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ వ్యాపారం వలన రైతాంగం తీవ్రమైన నష్టాల్లో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. పత్తి, సోయా, మొక్కజొన్నలు విదేశాల నుండి దిగుమతి అయితే భారతదేశంలో రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర రాక, తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. అమెరికాతో మిగతా యూరప్ దేశాలలో వ్యవసాయ రంగానికి అత్యధిక సబ్సిడీలు ఇస్తారని తెలిపారు. ఉత్పత్తి ఖర్చు తక్కువగా అక్కడ ఉంటుందని అన్నారు. అక్కడ పంటలను భారతదేశానికి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి అయితే మన దేశంలో పండించిన పంటలకు ధరలు లేక, రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. పత్తిపై భారతదేశం విధించే దిగుమర్శింకాన్ని రద్దు చేయడం వల్ల విదేశాల నుండి పత్తి భారతదేశానికి శ్రీమతి కావడంతో భారత దేశ రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం అమలు అయితే భారతదేశ వ్యాప్తంగా విద్యుత్తు చార్జీలు అధికం అయ్యే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తి తగ్గి, దేశంలో ఆహార భద్రత ప్రమాదానికి దారి తీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశాన్ని నట్టేట ముంచే విద్యుత్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.....

# మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన పలువురు



**ఆలేరు ఫిబ్రవరి 27. అఖండ భూమిని న్యూస్ (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన తంగళ్ళపల్లి వాణి రవికుమార్ లను ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన చింతలఫని సునీత శ్రీనివాస్ రెడ్డి, సముద్రాల శ్రీనివాస్, నారగోని శ్రీనివాస్ గౌడ్, బంధువుల పార్థసారధి రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శు భాకాంక్షలు తెలిపారు....

# బి టి ఎస్ పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్);** నిన్న ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్గర్ కి దృష్టికి బి టి ఎస్ పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం గురించి దృష్టికి తీసుకుపోయిన జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షట్కర్ . బ్రిడ్జి నిర్మాణం కోసం పరిష్కారం కోసము కృషిచేసిన ఎంపీ సురేష్ షట్కార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన దోమకొండ కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మండల అధ్యక్షులు అనంతరెడ్డి, గ్రామ సర్పంచ్ ఐరనీ నరసయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, నల్లపు శ్రీనివాస్, మర్రి శేఖర్, మల్లారెడ్డి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ నూతన జిపి పాలకవర్గాన్ని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్);** దోమకొండ గ్రామ పాలకవర్గ మొదటి సమావేశం సందర్భంగా శుక్రవారం పాలకవర్గాన్ని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి శాలువాలు కప్పి సన్మానించి శుభాభినందనలు తెలియజేశారు. సర్పంచ్ ఐరేని నర్సయ్య ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ మరియు వార్డు సభ్యులందరికీ శాలువాలు కప్పి సన్మానించారు. నూతన పాలకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వము తోడ్పాటు నిస్తుందని అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా స్వామి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్ పాలకుర్తి శేఖర్ గఫర్ నిమ్మ నర్సింలు ఐరేని రాజేందర్ బొబ్బసాని సుధాకర్ వార్డ్ సభ్యులు కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# శరవేగంగా కొనసాగుతున్న చెన్న మల్లికార్జున స్వామి దేవాలయం పున నిర్మాణ పనులు.

## టిటిడి పాలక మండల సభ్యులు జంగా కృష్ణమూర్తి



**మాచవరం ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో 11వ శతాబ్దంలో నాయకురాలు నాగమ్మ నిర్మాణం చేపట్టిన శ్రీ చెన్న మల్లికార్జున స్వామి వారి దేవాలయం పూన నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి .టీటీడీ పాలక మండల సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ దేవాలయం నూతన హంగులు రూపుదిద్దుకుంటుంది .ఇందులో భాగంగా ఈ పురాతన ఆలయాన్ని పున ప్రతిష్ట అనంతరం ధూప దీప నైవేద్యాలతో పాటు దైవేద్యమానంగా స్వామి వారికి సేవలు జరుగుతున్నాయి .దేవస్థానానికి మరింత శోభ తెచ్చే విధంగా స్వామి వారి దేవాలయానికి ఇరువైపుల ఉప ఆలయాలను నిర్మించుటకు అవసరమైన గ్రానైట్ రాళ్ళను శుక్రవారం చీమకుర్తి నుంచి దేవస్థాన ప్రాంగణానికి తరలించారు ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి నిర్మాణ పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో చెన్న మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ పాల్గొన్నారు

## మంత్రి నిమ్మల రామానాయుడును కలసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

--పలు అభివృద్ధి పనులకు నిధులు కోరుతూ వినతి



**ప్రత్తిపాడు, ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడును ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శుక్రవారం సచివాలయంలోని ఆయన ఛాంబర్లో కలిసి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు నిధులు కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సుబ్బారెడ్డి సాగర్ మరమ్మత్తు పనులు,చంద్రబాబు సాగర్ కాలువ నిర్మాణ పనులు,ఏలేరు ఎడమ కాలువపై రెగ్యులేటర్ నిర్మాణంతో పాటు వై ఆర్ సి ప్రాజెక్ట్ లో సిబ్బంది కొరత తదితర పనులకు అనుమతులు,కావలసిన నిధులు మంజూరు చేయమని కోరుతూ వినతి పత్రం అందచేసారు.మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మీడియాకు తెలిపారు.

## ఏ.ఎల్.పురం జెడ్పి హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



**గొలుగొండ ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం ఏ.ఎల్.పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న సందర్భంగా వారికి అవసరమైన పెన్నులు, రైటింగ్ ప్యాడ్‌లను తెదేపా మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ ఆధ్వర్యంలో చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు, ఎస్.ఎం.సి చైర్మన్ పాల్గొన్నారు. అలాగే పూర్వ విద్యార్థులు లాయర్ ప్రకాష్, చింతల వాసుదేవరాయులు మరియు ఏ.ఎల్.పురం టీడీపీ సీనియర్ నాయకులు హాజరై విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## చట్ట ఉల్లంఘనకు కఠిన చర్య: జోగంపేట పంచాయతీ కార్యదర్శి రవికుమార్ సస్పెండ్


– ఎంపీడీవో శ్రీనివాసరావు



**గొలుగొండ ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం జోగంపేట గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న బి. రవికుమార్‌ను సస్పెండ్ చేసినట్లు గొలుగొండ ఎంపీడీఓ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న రోలుగుంట మండలం బుచ్చింపేట గ్రామంలో పోలీసులపై దౌర్జన్యం చేసిన ఘటనకు సంబంధించి కొత్తకోట సీఐ కోటేశ్వరరావు కేసు నమోదు చేసి రవికుమార్‌ను రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఈ నెల 23న నర్సీపట్నం డీఎల్పీఓ ఉత్తర్వుల మేరకు సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు. సస్పెన్షన్ ఉత్తర్వులు మండల పరిషత్ కార్యాలయానికి అందినట్లు వెల్లడించారు. అలాగే జోగంపేట గ్రామ సచివాలయానికి ఇన్‌చార్జిగా కె. రాజేష్‌ను నియమించినట్లు తెలిపారు.

## సీతా రామ స్వామి నీ దర్శనం చేసుకున్న జన సేన పార్టీ ఇన్చార్జి





**కిర్లంపూడి మండలం అఖండ భూమి న్యూస్ ఫిబ్రవరి 27:** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి కాకినాడ జగపతినగరం గ్రామం , బాలరాజు కాలనీలో శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకున్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు ,ఈ సందర్భంగా ఆలయం అభివృద్ధి కి నిధులు కేటాయించాలని ఆలయ కమిటీ వారు కోరడం తో ఎమ్మెల్యే నెహ్రూ గారి దృష్టికి, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ గారి ద్రుష్టి ఎఅ తీసుకెళ్లి నిధులు మంజూరు కీ కృషి చేస్తానని రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల అధ్యక్షులు గంధం ప్రభాకర్, యల్లపు దొరబాబు, దాడి చిన్న బుజ్జి, కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరణం రాజబాబు, చిక్కాల కల్కి భగవాన్, నాగబోయిన శివ, కర్రీ కృష్ణ, ఆడారి హేమంత్, మరియు ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు

## తక్కువ వేతనాలతో బతుకు బండిపై అంగన్వాడీలు... పోరాటానికి సిద్ధం




**రంపచోడవరం, ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ జీవనోపాధి సమస్యలపై మరోసారి ఆందోళన బాట పట్టారు. పిల్లల పోషణ, గర్భిణీల సంరక్షణ, ఆరోగ్య అవగాహన వంటి బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ తగిన వేతనాలు, భద్రతా సౌకర్యాలు అందకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ అంగన్వాడీలు జిల్లా స్థాయిలో నిరాహార దీక్షలు చేపట్టారు. తక్కువ వేతనాలు, అధిక పనిభారం, ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల అంగన్వాడీ సిబ్బంది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న తమ సేవలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాలని వారు కోరుతున్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం, పదోన్నతులు వంటి డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మార్చి 2న విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నా ద్వారా తమ గళాన్ని ప్రభుత్వం వినిపిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ న్యాయమైన పోరాటానికి మద్దతు ఇవ్వాలని అంగన్వాడీలు కోరారు.

## పాఠశాలల్లో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అవసరం గ్రామ పెద్దలు, వర్తక సంఘం



**గొలుగొండ ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ.ఎల్.పురం జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యాబోధన, క్రమశిక్షణ స్థితిగతులపై స్థానిక శ్రీ అల్లూరి వర్తక సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కృష్ణప్రసాద్‌తో పాటు స్కూల్ సిబ్బందితో మాట్లాడి విద్యార్థులపై పర్యవేక్షణ మరింత బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంచుతూ విద్యకు దగ్గర చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే పాఠశాల మరుగుదొడ్ల పరిస్థితి సరిగా లేదని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ అల్లూరి వర్తక సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అటహాసంగా ప్రారంభమైన వరబాపునమ్మ జాతర మహోత్సవాలు



**గోకవరం, ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** తూర్పు గోదావరి జిల్లాలోని గోకవరం గ్రామ శివారు కొత్తపల్లి వెళ్లే రహదారిపై ఉన్న వరబాపునమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది నిర్వహించే ఈ జాతర స్థానిక ప్రజల్లో ప్రత్యేక భక్తి, ఉత్సాహాన్ని నింపుతోంది. మూడు రోజులపాటు జరిగే ఈ మహోత్సవాలకు ప్రాంత ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయంలో జాగరణ కార్యక్రమాలు, ప్రత్యేక భజన బృందాలతో ఆధ్యాత్మిక భజనలు, కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ పరిసరాలను ఆకర్షణీయంగా అలంకరించి భక్తులకు సౌకర్యాలు కల్పించామని చెప్పారు. రాత్రి వేళల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భక్తి గీతాలు నిర్వహించడంతో జాతర ప్రాంతం భక్తి మయ వాతావరణంతో మార్మోగుతోంది. అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం రంగులు వేయడం, గ్రానైట్ పనులు, స్టీల్ మెట్లు ఏర్పాటు చేయడం వంటి పనులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు అంబాల శ్రీనివాసరావు రూ.1,90,000 ధనసహాయం అందించినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ సహాయం ద్వారా ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని భక్తులు అభినందించారు. మూడు రోజుల జాతర అనంతరం అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కమిటీ సభ్యులు కోరారు. జాతర ప్రారంభ రోజునే గోకవరం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ జాతర ప్రాంతీయ సంప్రదాయాలు, భక్తి భావాలను ప్రతిబింబిస్తూ ప్రజలను ఏకం చేసే ఆధ్యాత్మిక వేడుకగా నిలుస్తోంది.

## చలో విజయవాడ అంగన్వాడీలు మహా ధర్నాక సిద్ధం కావాలి

రేఖ ఎలిజిబెత్





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** చలో విజయవాడ అంగన్వాడీలు మహా ధర్నాకి సిద్ధం కావాలి అని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ ప్రత్యేక పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బాపట్ల ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు నిర్వహించారు ప్రభుత్వం ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్మికులు, స్కీం వర్కర్లు వేతనాలు పెంచారని ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా రాష్ట్రప్రభుత్వం ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల గిఫ్ట్ కూపన్లు ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు.ఎవరి ప్రయోజనాల కోసం ఈ ప్రభుతం పనిచేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.హెల్పర్ల ప్రమోషన్‌కు నిర్దిష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని, పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మే నెల అంగన్వాడి సెంటర్లకు సెలవులు ఇవ్వాలని, మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వేతనాలు పెరగక, మరోవైపు యాప్‌లతో పని భారంతో శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి వేల సంఖ్యలో పోస్ట్ కార్డుల ద్వారా ఉత్తరాలు రాసి బాపట్ల హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ బాక్స్ లో ఉత్తరాలను వేసి వినూత్న పద్ధతిలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్టిసి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు తిరుమల రెడ్డి,మున్సిపల్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి సామ్యూల్ మద్దతుని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఝాన్సీ, బ్యూలా,ప్రమీల బాపట్ల సిఐటియు నాయకులు శరత్ తదితరులు పాల్గొన్నారు.

## తెర్నేకల్లు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ చెన్నమాధవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు



**దేవనకొండ ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):**

తేదీ రోజు కార్యక్రమం

25-02-2026 బుధవారం రాత్రి 10:00 గం

26-02-2026 గురువారం రాత్రి 9:05 గం

27-02-2026 శుక్రవారం ఉదయం దీక్షా హోమము, సాయంత్రం ప్రభోత్సవము.

28-02-2026 శనివారం సాయంత్రం 4:30 గం

01-03-2026 ఆదివారం సాయంత్రం పారువేట ఉత్సవము.

02-03-2026 సోమవారం ఉదయం

ఈ కార్యక్రమాలు కర్నూలు టౌన్ పురోహితులు ములుకుట్ల అంజనేయ శర్మ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి.

ఆలయ అర్చకులు: పూజారి మధు, పూజారి సూర్యనారాయణాచార్యులు.

నిర్వాహకులు మరియు ఆహ్వానించేవారు

ధర్మకర్తలు: శ్రీ పాటిల్ విజయ తిరుమల రెడ్డి, శ్రీమతి పాటిల్ నివేదిత రెడ్డి మరియు కీ॥శే॥ పాటిల్ సోమి రెడ్డి గారి కుటుంబ సభ్యులు.

సహకారం: గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వీ్యా., వీ్యా.ఎ.జ. సభ్యులు, గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు.

కార్యనిర్వహణాధికారి: పి.యస్. రాధాకృష్ణ.

విశేషాలు

పునర్నిర్మాణం: ఈ కార్యక్రమాలు శ్రీ లక్ష్మీ చెన్నమాధవస్వామి ఆలయ పునః నిర్మాణ దాత కీ॥శే॥ పాటిల్ సూర్యనారాయణ రెడ్డి గారి ఆశీర్వాదంతో నిర్వహించబడుతున్నాయి.

ముఖ్య ఘట్టం: ఫిబ్రవరి 28న సాయంత్రం 4:30 గంటలకు రథోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది.

ముగింపు: మార్చి 2వ తేదీ సోమవారం ఉదయం వసంతోత్సవంతో వేడుకలు ముగుస్తాయి

## తెర్నేకల్‌లో ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట

నలమూలల నుంచి నాయకుల రాక

గ్రామంలో ఉత్సవ వాతావరణం

**దేవనకొండ, ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఈనెల 29న వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ నలమూలలలో ఉన్న వాల్మీకి సంఘ సభ్యులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కప్పట్రాళ్ల బుజ్జమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్రయ్య నాయుడు, తెర్నేకల్ వాసి బి. ప్రతాప్ నాయుడు బి కార్తీక్ నాయుడు, బోయ వెంకన్న మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సమాజానికి దారి చూపిన మహర్షి అని కొనియాడారు. ఆయన రచించిన రామాయణం భారతీయ సంస్కృతికి మార్గదర్శక గ్రంథమని తెలిపారు. అలాంటి మహనీయుడి విగ్రహాన్ని గ్రామంలో ప్రతిష్టించడం గర్వకారణమని పేర్కొన్నారు. విగ్రహ ప్రతిష్ట వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలో భారీ శోభాయాత్ర కూడా నిర్వహించేందుకు యువత, మహిళా సంఘాలు సమన్వయంతో ముందుకొచ్చినట్లు చెప్పారు. గ్రామ ప్రజలు ఒక్కటిగా కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సాంస్కృతిక చైతన్యానికి నాంది ఐక్యతకు చిహ్నంగా విగ్రహం వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టతో గ్రామంలో సాంస్కృతిక చైతన్యం మరింత పెరుగుతుందని, యువతలో ఆధ్యాత్మిక భావనలు పెంపొందుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు సహా వివిధ ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి హాజరుకానున్నారని తెలిపారు. గ్రామ పరిసర ప్రాంతాల నుంచీ కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. గ్రామంలో ఇప్పటికే శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, పండుగ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. రంగురంగుల తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ విగ్రహ ప్రతిష్ట గ్రామ ఐక్యతకు చిహ్నంగా నిలవాలని, వాల్మీకి మహర్షి ఆశీస్సులు గ్రామంపై ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్యాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామీణ ఉపాధికి కొత్త దిశ: వీబీ-జి రాంజీ చట్టం--2025

-100 నుంచి 125 పని దినాలు -- కూలీలకు ఆదాయ భద్రత

-వేతన జాప్యానికి పరిహారం, వ్యవసాయానికి కూలీల కొరతకు చెక్

-ఆరు వారాల అవగాహన కార్యక్రమాలు --

పారదర్శక అమలు లక్ష్యం- ఎంపీడీఓ శ్రీనివాసరావు




**గొలుగొండ ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో నూతనంగా 'వికసిత భారత్ రోజ్గార్ మరియు ఆజీవిక మిషన్ గ్రామీణ (వీబీ-జి రాంజీ) చట్టం--2025'ను తీసుకువచ్చిందని గొలుగొండ ఎంపీడీఓ శ్రీనివాసరావు వెల్లడించారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ చట్టం ద్వారా గతంలో ఉన్న 100 పని దినాలను 125 రోజులకు పెంచడం జరిగిందని, ఇది గ్రామీణ కూలీలకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు. వేతన చెల్లింపుల్లో జాప్యం జరిగితే తగిన పరిహారం చెల్లించేలా నిబంధనలు కఠినతరం చేశామని, నిరుద్యోగ భృతిని కూడా సమర్థవంతంగా అమలు చేస్తామని వివరించారు. రైతుల అవసరాల దృష్ట్యా విత్తనాలు వేసే సమయం, కోత కాలాల్లో ఉపాధి పనులు నిలిపివేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల కాలాన్ని కేటాయించవచ్చని, దీనివల్ల వ్యవసాయ రంగానికి కూలీల కొరత ఉండదన్నారు. పరిపాలన వ్యయ పరిమితిని 6 శాతం నుంచి 9 శాతానికి పెంచడం వల్ల క్షేత్రస్థాయి యంత్రాంగం మరింత సమర్థంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఆరు వారాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసిందని తెలిపారు. మండల సమావేశాలు, గ్రామసభలు, రచ్చబండలు, పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించడంతో పాటు, చివరి వారంలో ఉత్తమంగా పనిచేసిన శ్రామికులను సన్మానిస్తామని చెప్పారు. నీటి భద్రత, మౌలిక వసతులు, జీవనోపాధి, వాతావరణ మార్పులకు అనుగుణంగా పనులను నాలుగు విభాగాలుగా విభజించి, సాంకేతికతతో అవినీతికి తావులేకుండా ఈ పథకాన్ని అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో సూర్యామణి, పరిపాలన అధికారి మహేశ్వరరావు పాల్గొన్నారు.

## బోడ్డేరు వాగులో ఇసుక దోపిడీ రైతులకు కన్నీరు

అధికారుల నిర్లక్ష్యంతో పెచ్చుమీరుతున్న ఇసుక అక్రమ రవాణా



**గొలుగొండ ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని చోద్యం--లింగంపేట సరిహద్దుల్లో ప్రవహిస్తున్న బోడ్డేరు వాగు ఇసుక వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తుండగా, స్థానిక రైతులకు మాత్రం నష్టం మిగులుస్తోంది. ఎటువంటి అనుమతులు లేకుండా రేయింబవళ్లు సాగుతున్న ఇసుక అక్రమ రవాణాతో నది పరివాహక భూములు కోతకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లింగంపేట నూకాలమ్మ అమ్మవారి గుడి వెనుక భాగం నుంచి భారీగా ఇసుక తరలింపుతో వాగు దిశ మారి వర్షాకాలంలో పంట పొలాలు మునిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. రోజూ లింగంపేట, చోద్యం, కృష్ణదేవిపేట గ్రామాల నుంచి సుమారు 50కిపైగా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో అక్రమ రవాణా జరుగుతున్నా, సమీపంలోని సచివాలయాలు ఉన్నప్పటికీ చర్యలు లేకపోవడంపై రైతులు మండిపడుతున్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఇసుక దోపిడీని అరికట్టి సాగు భూములను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామీణుల దాహార్తిని తీర్చడమే నాసా లక్ష్యం



**శంఖవరం ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మారుమూల గ్రామాల్లోని ప్రజల దాహార్తిని తీర్చడమే తుని పట్టణానికి చెందిన నాసా సేవా సంస్థ లక్ష్యమని షెబా సంస్థ డైరెక్టర్ రాజా కులపతి అన్నారు. శంఖవరం మండలంలోని కె గౌరంపేట గ్రామంలో నాసా సంస్థ ఆధ్వర్యంలో నూతనముగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరును వెల్స్ ఫర్ లైఫ్ సంస్థ డైరెక్టర్లు మైకేల్ వైజర్, డేవిడ్ వాన్ జామెరన్, వ్యాన్ వాన్ జామెరన్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆకాంక్షను, అవసరాలను నెరవేర్చే తల్లి లాంటి సేవా సంస్థ నాసా సేవా సంస్థ అని కొడియాడారు. కార్యక్రమంలో ఆశా సిబ్బంది పోలం వెంకటరత్నం, వేల్పుల దొంగబాబు, చీలి ప్రసాద్, గ్రామస్తులు బండి గొల్లబాబు, చాగంటి శ్రీను, గొలగాని కృష్ణ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 28-02-2026

## తక్కువ వేతనాలతో బతుకు బండిపై అంగన్వాడీలు పోరాటానికి సిద్ధం



**రంపచోడవరం, ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ జీవనోపాధి సమస్యలపై మరోసారి ఆందోళన బాట పట్టారు. పిల్లల పోషణ, గర్భిణీల సంరక్షణ, ఆరోగ్య అవగాహన వంటి బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ తగిన వేతనాలు, భద్రతా సౌకర్యాలు అందకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ అంగన్వాడీలు జిల్లా స్థాయిలో నిరాహార దీక్షలు చేపట్టారు. తక్కువ వేతనాలు, అధిక పనిభారం, ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల అంగన్వాడీ సిబ్బంది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న తమ సేవలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాలని వారు కోరుతున్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం, పదోన్నతులు వంటి డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మార్చి 2న విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నా ద్వారా తమ గళాన్ని ప్రభుత్వం వినిపిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ న్యాయమైన పోరాటానికి మద్దతు ఇవ్వాలని అంగన్వాడీలు కోరారు.

## పాఠశాలల్లో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అవసరం గ్రామ పెద్దలు, వర్తక సంఘం



**గొలుగొండ ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ.ఎల్.పురం జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యాబోధన, క్రమశిక్షణ స్థితిగతులపై స్థానిక శ్రీ అల్లూరి వర్తక సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కృష్ణప్రసాద్‌తో పాటు స్కూల్ సిబ్బందితో మాట్లాడి విద్యార్థులపై పర్యవేక్షణ మరింత బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంచుతూ విద్యకు దగ్గర చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే పాఠశాల మరుగుదొడ్ల పరిస్థితి సరిగా లేదని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ అల్లూరి వర్తక సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ఎస్టీ కుటుంబానికి చెందిన వ్యక్తి ఆధార్ కార్డును తప్పనిసరిగా కలిగి ఉండాలి: తాసిల్దార్ సిహెచ్ పద్మావతి

(రేపల్లె నియోజకవర్గ ఇంచార్జి: సిహెచ్ రాంబాబు.



**చెరుకుపల్లి ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎస్టీ కుటుంబాలకు చెందిన ప్రతి ఒక్కరు ఆధార్ కార్డును విధిగా కలిగి ఉండాలని తాసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చెరుకుపల్లి లో ఎస్టీ కుటుంబాల సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఎవరెవరికి ఆధార కార్డులు, రేషన్ కార్డులు ఉన్నాయి, ఎవరికి లేవు అని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఆధార్ కార్డు వలన ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని వారికి వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఆధార కార్డును కలిగి ఉండడం ద్వారా రేషన్ కార్డును మరియు హెల్త్ కార్డును మరియు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోగలుగుతారని ఆమె ఎస్టీలకు వివరించారు. ఆధార్ కార్డు లేనివారికి మండలంలోని ఆధార్ సెంటర్ ల ద్వారా తక్షణమే ఆధార్ కార్డు అందించడం జరుగుతుందని అవకాశాన్ని ప్రతి ఒక్క ఎస్టీ కుటుంబంలో ఆధార్ కార్డు లేని వారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో రేపల్లె హెచ్ డబ్ల్యు ఓ రామలక్ష్మి, వీఆర్వో నాగరాజు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి కార్యాలయంలో రాష్ట్రస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న..! ఏపీ. ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని..!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ ఉవెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏ..పి.ఈ. డబ్ల్యు.ఐ.డి.సి) కార్యాలయంలో శుక్రవారం రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సంస్థకు చెందిన రాష్ట్రస్థాయి అధికారులు,మేనేజింగ్ డైరెక్టర్ (ఎం.డీ)చైర్మన్,ఇంజనీర్లు తదితరులు హాజరయ్యారు.ప్రత్యేకంగా రాష్ట్ర ఎ.పి.ఈ.డ బ్ల్యూ.ఐ.డి.సి డైరెక్టర్ జి.నాగముని పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాబోయే కాలానికి సంబంధించిన ప్రణాళికలు,అభివృద్ధి పనుల పురోగతి,మౌలిక వసతుల మెరుగుదల,మరియు చేపట్టాల్సిన కొత్త ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారు.పనుల వేగవంతమైన అమలు,నాణ్యత ప్రమాణాల పాటింపు,మరియు సమయపాలనపై అధికారులు దృష్టి సారించారు.రాష్ట్రంలో విద్యా మరియు సంక్షేమ రంగాల అభివృద్ధికి అవసరమైన చర్యలను వేగంగా చేపట్టాలని నిర్ణయించారు.

## వీధి కుక్కల దాడిలో 11 గొర్రెల పిల్లలు మృతి



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం పందివానిపల్లి గ్రామంలో బత్తుల బురయ్య అనే గొర్రెల వ్యాపారి లక్ష రూపాయలు ఖర్చుపెట్టి రెండు రోజుల క్రితమే 11 గొర్రెపిల్లలు తెచ్చుకొని వాటిని పెంచుకొని జీవన కొనసాగించాలని చూసిన ఆ వ్యాపారికి పెద్ద కష్టమే వచ్చి పడింది. శుక్రవారం వీధి కుక్కలు 11 గొర్రెలు పిల్లలపై దాడి చేసి చంపాయి బత్తుల బొర్రయ్య ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## విద్యార్థి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేత



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కొత్తపల్లి ఎమ్ పియుపిఎస్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న పోలు కృష్ణ అనే విద్యార్థికి ప్లేట్స్ లెట్స్ పడిపోవడం కారణంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు.కృష్ణ తల్లిదండ్రులు నీరుపేద కుటుంబం కావడంతో విద్యార్థి వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.విద్యార్థి కృష్ణ పరిస్థితి తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి రూ.7 వేలు సేకరించి ఆ నగదును కృష్ణ తల్లికి శుక్రవారం పాఠశాలలో అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి లాల జ్యోతి,ఉపాధ్యాయులు డి జీవన జ్యోతి,ఎస్ కె చాంద్ భాషా,పటాన్ మహబూబ్ ఖాన్,జెడి పార్థసారథి,ఎమ్ మురళి గోపాల్,శ్రీనివాసులు,పి.రవికుమార్,ఎం.వి. రామ్మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంలో అదే కుటుంబంలో విద్యార్థి కృష్ణ తమ్ముడు మూడో తరగతి చదువుతున్న పోలు విష్ణు ను ఉపాధ్యాయుడు ఎం శ్రీనివాసరావు దత్తత తీసుకొని తన పెద్ద మనసును చాటుకున్నారు. నేటి నుండి విద్యార్థి విష్ణు బాగోగులన్నీ శ్రీనివాసరావు చూసుకుంటానని చెప్పి వాగ్దానం చేసాడు.తోటి ఉపాధ్యాయులు శ్రీనివాసరావును అభినందించారు.

## ఆలయ నిర్వాహకులు పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో ఘనంగా వెంకన్న స్వామి కళ్యాణ మహోత్సవం

### కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన తోట రవి,తోట గాంధీ,తోట వరుణ్,పాముల చంటి తదితరులు..





**కిర్లంపూడి, ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి అష్టమ వార్షిక కళ్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు,జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నిత్యార్చన హోమం,బలిహరణ,సాయంత్రం స్వామి వారికి అర్చన,నిత్యహోమం వంటి పూజలు ఆలయ అర్చకులు గోవర్ధనం శ్రీధర్ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామివారికి అర్చన నిత్యహోమం,బలిహరణం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పాముల వీరబాబు శరణ్య దంపతులు,గంగ్రెడ్డి అప్పలమూర్తి గంగభవాని దంపతులు పీటలపై కూర్చుని శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ పాల్గొని స్వామివారిని దర్శించుకుని దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ కుమారుడు తోట వరుణ్,మాజీ సర్పంచ్ కర్రి సూర్యకుమార్,వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి,శరకణం భద్రం,మండల వైసీపీ ఉపాధ్యక్షులు పాముల చంటి,మళ్ల నాగు,నక్కా అప్పలరాజు,నైదాన బాబ్జి,పెంటకోట శ్రీరాములు,శరకణం తాతాజీ,మండల బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు,దాడి పెదబుజ్జి,శరకణం పెదకాపు,యల్లపు నానాజీ,శరకణం సంతోష్,పెంటకోట సాయి,బుద్ధ సాయి,ఆడారి శివనాగు,దాడి గోవిందు,యల్లపు లోవ తదితర భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కనులారా తిలకించారు.

## బనగానపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులతో వెట్టిచాకిరి



**నంద్యాల జిల్లా బనగానపల్లె ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం లో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో 2025-2026 సంవత్సరానికి గాను మద్దతు ధరకు సేనగలు 5875 రూ ,కందులు 8000 రూ లకు కొనుగోలు చేస్తున్నారు. కానీ అక్కడి సిబ్బంది రైతులతో మాట్లాడే తీరు సరిగా లేదు. రైతులను మభ్యపెట్టి తమ సొంత పనులు చేయించుకుంటున్నారు . వారి పనులు చేసిన వారికి టోకెన్స్ ముందు ఇస్తూ రైతులను అవకతవకలు చేస్తున్నారు. శెనగలు విక్రయనికి వచ్చిన రైతులతో సిబ్బంది ప్రవర్తించవలచిన తీరు బాగోలేదు. మార్కెట్ యార్డ్ సిబ్బంది కింద పనులు చేయటానిక వచ్చామా లేదా మేము పండించిన పంటను అమ్ముకోవడానికి వచ్చామా అని రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ సిబ్బంది పైన మండి పడుతున్నారు .

## సీతా రామ స్వామి నీ దర్శనం చేసుకున్న జన సేన పార్టీ ఇన్చార్జి





**కిర్లంపూడి మండలం ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి కాకినాడ జగపతినగరం గ్రామం , బాలరాజు కాలనీలో శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకున్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు ,ఈ సందర్భంగా ఆలయం అభివృద్ధి కి నిధులు కేటాయించాలని ఆలయ కమిటీ వారు కోరడం తో ఎమ్మెల్యే నెహ్రూ గారి దృష్టికి, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ గారి ద్రుష్టి నిఅ తీసుకెళ్లి నిధులు మంజూరు కీ కృషి చేస్తానని రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల అధ్యక్షులు గంధం ప్రభాకర్, యల్లపు దొరబాబు, దాడి చిన్న బుజ్జి, కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరణం రాజబాబు, చిక్కాల కల్కి భగవాన్, నాగబోయిన శివ, కర్రి కృష్ణ, ఆడారి హేమంత్, మరియు ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు

## అతివేగం ప్రమాదానికి దారి... పశువులు అడ్డుగా రావడంతో కారు పల్టీ







**రంపచోడవరంనియోజకవర్గం, ఫిబ్రవరి 27;(అఖండ భూమి న్యూస్)** పోలవరం జిల్లా అడ్డతీగల పరిసర ప్రాంతంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. అడ్డతీగల నుంచి వస్తున్న ఓ కారు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న సమయంలో పైడి పుట్ట కాలువ సమీపంలోని శివాలయం వద్ద అకస్మాత్తుగా పశువులు రహదారిపైకి రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో కారు అదుపు తప్పి పల్టీలు కొట్టి రోడ్డుకు పక్కనున్న రాయిని ఢీకొట్టినట్లు సమాచారం. ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండడంతో వాహనం తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని బయటకు తీసి సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## కురుమ సామాజిక వర్గానికి రాజ్యసభ అవకాశం కల్పించాలి

### కురుమ సంఘం డిమాండ్...

**ఆలేరు ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నిక కానున్న రాజ్యసభ స్థానానికి కురుమ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ కంచె ఐలయ్య కురుమ, గౌరీ సతీష్ కురుమలకు అవకాశం కల్పించాలని కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముత్త సంపత్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆయన అఖండ భూమిని ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిసి సామాజిక వర్గాలకు పక్షపాతి అని నిరూపించుకుంటూ, సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కురుమ సామాజిక వర్గానికి రాజ్యసభ టికెట్ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడానికి, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కురుమ సామాజిక వర్గం చేసిన కృషిని ఈ సందర్భంగా వివరించారు.

## వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ సమస్యలు లేకుండా పరిష్కరిస్తాము విద్యుత్ ఏఈ పి కిషోర్



**పుల్లలచెరువు ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో ఎక్కడ కూడా విద్యుత్ సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని విద్యుత్ ఏఈ పి కిషోర్ తెలిపారు.మండలంలోని మర్రివేముల గ్రామంలో శుక్రవారం విద్యుత్ వినియోగదారులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వేసవికాలంలో అత్యధికంగా విద్యుత్ వినియోగం ఉంటుందని తద్వారా విద్యుత్ హెచ్చుతగ్గుట వలన నివాసాల్లో గృహోపకరణాలు కాలిపోయే ప్రమాదం ఉంటుందని అన్నారు.అత్యధిక లోడు ఉన్న ప్రాంతాల్లో లోవోల్టేజి కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐటి వారం పంచాయతీలోని గండిబాయి గూడెంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయి త్వరలో అందుబాటులో రానున్నట్లు తెలిపారు.మర్రి వేములలో అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే రంగన్నపాలెం గ్రామం వద్ద 220/132/33 కెవి నూతన విద్యుత్ పవర్ ట్రాన్స్మిషన్ సబ్ స్టేషన్ నిర్మాణం అతి త్వరలోనే పూర్తి కానున్నట్లు తెలిపారు.వీటి ద్వారా మండలంలో విద్యుత్ సరఫరాలో ఎక్కడ కూడా అంతరాయం లేకుండా నిరంతరయంగా విద్యుత్ అందనున్నట్లు వివరించారు.అలాగే అవసరమైన చోట విద్యుత్ పరివర్తకాలు,నూతన తీగలు అమర్చి సమస్యలు పరిష్కరిస్తామని.

## ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ రోడ్లపై మోటారు వాహనాలు ఆపి పత్రాలుతనిఖీ చేయడం చలానాలు- దందా నిర్వహిస్తున్న వైనం






**యానం ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** యానాం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నరేంద్రన్,,,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యం. అరులాజగన్ విధులలో లేనప్పుడు నరేంద్రన్ పబ్లిక్ రోడ్లపై మోటారు వాహనాలను ఆపి మోటారు వాహనాలకు కేసులు-పత్రాలు తనిఖీ చేయడం మరియు డబ్బులు దందా చేస్తున్న వైనం..... వివరాలలోకి వెళితే యానం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్(అమలు సహాయకుడు)గా విధులు నిర్వహిస్తున్న నరేంద్రన్ 27-02-26 శుక్రవారం ఉదయం 11-56 ని:లకి యానం కొత్త బస్టాండ్ ఆవరణలో నాలుగు చక్రముల వాహనములు-ఆటోలు-మోటార్ బైకులు ఆపి పత్రాలు తనిఖీ చేయడం మోటారు వాహనాలకు కేసులు- చలాణాలు విధించడం మరియు డబ్బులు దందా నిర్వహిస్తున్నారని పలువురు వాహనదారులు తెలిపారు..అయితే 26-02-26 గురువారం నాడు యానం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యం. అరులాజగన్ అధికారి పుదుచ్చేరి వెళ్లడం జరిగినదని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అధికారి లేకుండా నరేంద్రన్ మోటారు వాహనములు ఆపి తనిఖీలు చేయడము మరియు చలానాలు విధించడం మరియు వాహనదారుల వద్ద డబ్బుల దందా చేయడం జరుగుచున్నదని నరేంద్రన్ కి తగిన అధికారం లేకపోయినా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హోదాను అక్రమంగా వాడుకుంటూ మోటారు వాహనాలు ఆపి పత్రాలుతనిఖీ చేయడం చలానాలు రాస్తున్న నరేంద్రన్ పై యానం మరియు పుదుచ్చేరి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పలువురు తెలిపారు...

## జి ఎఫ్ ఎల్ ఎన్ పై అదనపు డైరెక్టర్ సమీక్ష

**పుల్లల చెరువు ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలో జి ఎఫ్ ఎల్ ఎన్ 75 డీఏపీ అమలు పై అడిషనల్ డైరెక్టర్ ఎ.సుబ్బారెడ్డి సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఉదయం జరిగిన సమీక్షలో భాగంగా మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో గూగుల్ మీట్ ద్వారా ఆయన ముచ్చటించారు. పాఠశాల విద్యార్థుల భాషా నైపుణ్యాలు,గణిత సామర్థ్యాలపై ఆరా తీశారు.స్పష్టమైన ఉచ్చారణ, స్థాయిని మించి విద్యా సామర్థ్యాలు చూపిన చిన్నారులను అభినందించారు. మండలం లోని చౌటపచెర్ల ఎస్సీ , కుంధంపల్లి, నరజాముల పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తో మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందించాలని మండల విద్యాశాఖ అధికారులకు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ వర్చువల్ సమావేశంలో అందరు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు మండల విద్యా అధికారులు శ్రీ ఎం.వి.భాస్కర్, ఎం.జె.ఇందిర ప్రసాద్ పాల్గొన్నారు

## నేడు సింగరోట్ల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం



**మాచవరం ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిల్లుట్ల శివారు సింగరోట్లా శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి (కొండ సింగరయ్య) కళ్యాణ వేడుకలు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు కొండ దిగువున నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ తెలిపారు. స్వామి వారి కళ్యాణ వేడుకలకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని ఇప్పటికే కొండ దిగువున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థాన కమిటీ తెలిపారు కళ్యాణం అనంతరం వేలాదిమంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పిల్లుట్ల సింగరాయపాలెం తండా గ్రామస్తుల సహకారంతో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహిస్తున్నారు కళ్యాణ అనంతరం స్వామివారిని ప్రత్యేక వాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు అన్నారు ఈ సందర్భంగా ప్రత్యేక విద్యుత్ ప్రభలతో పాటు స్వామివారికి మొక్కులు చెల్లించుకునేందుకు వేలాదిమంది భక్తులు హాజరవుతారన్నారు

## నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలు





**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం వార్షికోత్సవ వేడుకలు గణంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా బనగానపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి వి కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు. అతను మాట్లాడుతూ ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలి తల్లి దండ్రులు ఎలా ప్రవర్తిస్తే పిల్లలు అలాగే ప్రవర్తిస్తారు. ముఖ్యంగా పిల్లలకు దైవ భక్తి , దేశ భక్తి గురించి మంచి అలవాట్లు నేర్పించాలి. పిల్లల హృదయాలు ఒక తెల్ల కాగితం లాంటిది దానిపై ఇంకు చల్లితే కాగితం పనికి రాకుండా పోతుంది. అలాగే ఆ పేపర్ పైన అక్షరాభ్యాసం చేస్తే ఎలా ఉంటుందో అలా పిల్లలను తీర్చి దిద్దలి. ఉపాధ్యాయులు పిల్లలకు మంచిగా చదువు చెప్పి మంచి అలవాట్లు నేర్పించాలి అని ప్రసంగించారు. అలాగే పిల్లలు సైన్స్ విషన్ కార్యక్రమం లో భాగంగా ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టమ్, ప్లాస్టిక్ రహిత కాలుష్యం వివిధ రకాల సిస్టమ్ గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జీ సూర్యనారాయణ రెడ్డి, శేషసేయన రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు ఏం శ్రీనివాసులు, పి ఆర్ కిరణ్ కుమార్ రెడ్డి,చైర్మెన్ పి బి సీలమన్న ,రిటైడ్ టీచర్ బాల కుళాయి, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

శనివారం 28-02-2026

# నిందితులను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలి

## బీసీ సంఘం నాయకులు ప్రవీణ్ డిమాండ్...




**రాజపేట ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా తాండూరు మండలంలోని కుమ్మెర గ్రామంలో అగ్రకుల అహంకారంతో బిసి, దళిత కుటుంబానికి చెందిన గణేష్ చంద్రకళపై అమానుషంగా దాడి చేసి, పసికందు మరణానికి కారణమైన వారిపై హత్య కేసుతోపాటు ఎస్సీ, ఎస్టి, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు రజక సంఘాల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూగంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు జరగకుండా బిసి, ఎస్సీ, ఎస్టీలపై భౌతిక దాడులు భవిష్యత్తులో జరగకుండా నివారించేందుకు కుమ్మెర నిందితులను కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కుమ్మెర ఘటనలో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని రాజకీయాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సట్టు సిద్ధులు, బిక్షపతి, సంగం ఆంజనేయులు, పుల్లంగారి కిరణ్, వరిమడ్ల కనకయ్య, సంగెం వేణుగోపాల్, సట్టు రవీందర్, సంఘం కుమార్, పుల్లెంగారి వంశీ, ఐరేని పరుశరాములు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన దావా స్వాతి రామేష్





**బెల్లంపల్లి ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దావ స్వాతి రమేష్ బాబు, అలాగే వైస్ చైర్మన్ గా సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు.బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరై వారినీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పాలకవర్గం పనిచేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రధాన్యత ఇవ్వాలని అయన సూచించారు.అలాగే చైర్పర్సన్ దావా స్వాతి రమేష్ మాట్లాడుతూ..34వార్డు ప్రజలకు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని,వివిధ పార్టీల నుండి గెలుపొందిన కౌన్సిలర్లు అందరూ కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఒక కుటుంబం లాగాపని చేసుకోవాలని వార్డులో గెలిచిన కౌన్సిలర్ అందరికీ సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను నూతనంగా ఏర్పడిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లను పుష్పగుచ్ఛం శాలువలతో వారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# మృతురాలి భౌతిక దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజని



**ఆలేరు ఫిబ్రవరి 27.(అఖండభూమి న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా యువజన సంఘం నాయకులు కుతాటి అంజన్ కుమార్ అమ్మమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు నాలుగో వార్డ్ మున్సిపల్ కౌసర్ బిజని కళ్యాణి మధు హుటాహుటిన మృతురాలి నివాసానికి వెళ్లి, ఆమె పార్థివ దేహం పై పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి సరాబు సంతోష్ గుప్తా, నాయకులు కాసులబాధ బన్నీ, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

# నూతన కలెక్టర్ ను కలిసిన ఎంపీ చామల



**ఆలేరు ఫిబ్రవరి 27 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ జయంతి, జనగామ జిల్లా కలెక్టర్గా సందీప్ కుమార్ ఝు లను శుక్రవారం నాడు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వేరువేరుగా కలిసి, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఇరు జిల్లాలకు సంబంధించిన పలు అంశాలపై కులంకుశంగా చర్చించారు....

# దోషులను కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలి



**బొమ్మలరామారం ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** కర్నూల్ జిల్లా తాండూరు మండలంలోని కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో జరిగిన సంఘటనలో రెండు నెలల పసికందు మరణానికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారంనాడు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ యువత ఆధ్వర్యంలో చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. అనంతరం గ్రామ సర్పంచ్ బట్కిరి జ్యోతి బీరప్ప మాట్లాడుతూ చిన్నారి మరణానికి కారణమైన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు....

# అమరవీరుల పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా పోరాటాలను ముందుకు తీసుకువెళ్లాలి



**రాజపేట ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** దేశంలో దోపిడి రహిత సమసమాజ నిర్మాణం కోసం అహర్నిశలు పోరాడుతూ మరణించిన అమరవీరుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సిపిఐ జిల్లా నాయకులు చిగుళ్ల లింగం పిలుపునిచ్చారు. శుక్రవారంనాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని పాముకుంట గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకుడు గట్టుగల ఎల్లయ్య 22వ వర్ధంతి సభను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎల్లయ్య స్మారక స్థూపానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగయ్య భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ మూర్తి కోసం సాగిన పోరాటంలో అగ్ర భాగాన నిలిచేవారని గుర్తు చేశారు. పేదలకు ఇళ్ల స్థలాల కోసం సాగిన పోరాటంలో ఆయన చూపిన తెగువ మరువలేనిదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ చేసిన భూ పోరాటంలో పాల్గొని, భూమిలేని నిరుపేదలకు భూమిని పంచిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి అందించడంలో ఎల్లయ్య చేసిన త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఇంజ హేమలత, నాయకులు మూల పోచయ్య, దొంతిసారం లక్ష్మీపతి, గట్టుగల ఎల్లయ్య కుటుంబ సభ్యులు బాబురావు, జానయ్య, గ్రామపుర ప్రముఖులు ఎల్లయ్య, వెంకటాపురం రమేష్, మాచర్ల నరసయ్య, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు....

# ఘనంగా మహా పూర్ణహుతి, చక్రతీర్థం







**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు ఉదయం శ్రీ స్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం మహా పూర్ణహుతి, చక్రతీర్థం కార్యక్రమాలను శ్రీ పంచరాత్రగమ శాస్త్రానుసారముగా ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞచార్యులు, వేద పండితులు, అర్చక బృందం పారాయానికులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో దేవాదాయ ధర్మాదాయ శాఖ డైరెక్టర్ ఎం హనుమంతరావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి జై భవాని శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి, ఉపకార నిర్వహణ అధికారి, సహాయ కాలనీ నిర్వహిణ అధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూర్ణహుతి ప్రత్యేకత, ఓం పూర్ణ మాద: పూర్ణమిద: పూర్ణాకు పూర్ణ మాదచ్యతే అని సంకల్పించి, పూర్ణహృతి ఫలమును భగవత్ అర్పణం గావించి, సప్త లోకములు సుఖ శాంతి వయములు కావాలని కోరుకొనుచు వసోర్ధార మొదలగు మంత్రములతో లోకంలో సుభ సృష్టిని కురిపించమని భగవానుని వేడుకొని, ఎంతో భక్తి భర్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చక్రతీర్థం ప్రత్యేకత శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో చక్రతీర్థం (అవబృత మహోత్సవం) ఎంతో ప్రత్యేకతను కలిగి ఉన్నది. శ్రీ సుదర్శన చక్రతల్వార్లను కలిగి ఉన్నది. శ్రీ సుదర్శన చక్ర తల్వాలను ప్రతినిత్యం ఆగమ శాస్త్రానుసారంగా ఆరాధన నిర్వహించి, ఉత్సవాంతమున పంచామృత స్నాపన తిరుమంజన వేడుకలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారి పుష్కరణలో పవిత్ర స్థానం గావించిన సుదర్శన చక్ర ప్రభావం వలన తీర్థ రాజము అత్యంత పవిత్రతను పొందును. ఈ జలంలో భక్తులు స్నానమాచరించిన ఎంతో పుణ్య ప్రధమణి శాస్త్రం తెలియజేస్తుంది. సాయంకాలం కార్యక్రమాలు శుక్రవారం సాయంకాలం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్య ఆరాధనల అనంతరం శ్రీ పుష్పయాగం, దేవతోద్వాసన, దోపు ఉత్సవం కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు, ప్రధాన అర్చకులు, యజ్ఞచార్యులు, అర్చక బృందం, వేద పండితులు పారాయానికిలు, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. శ్రీ పుష్ప యాగం ప్రత్యేకత బ్రహ్మోత్సవంలో తెలిసి తెలియక జరిగిన సర్వవిధ దోషములను తొలగించుటకు గాను రాయచితంగా ఈ పుష్పయాగం నిర్వహించగలరు. పుష్పం పరిమళం రెండును భగవంతుని స్వరూపమని వాటిని భక్తి పూర్వకంగా భగవంతునికి సమర్పించిన జన్మ రహిత్యం కలుగునని కపింజల సంహిత తెలియజేస్తున్నది. ఉత్సవాల దేవుడికి నిర్వహించబడు శ్రీ పుష్పయాగ మహోత్సవమునకు దేవ కోటి విచ్చేసి, వీక్షించి అనుగ్రహం పొందుట పురాణ ప్రసిద్ధం. దేవతో దువాసన విశిష్టత బ్రహ్మోత్సవాలను ఆహ్వానించబడిన దేవతలకు మహా పూర్ణహుతితో హవిస్సులు అందజేసే, వారికి ప్రీతికరమైన రాగములతో, వేల తాళముల మధ్య వారి స్వస్థలమునకు ప్రక్రియనే దేవతోద్వాసన. ఈ వేడుక ద్వారా ఆనందభరితమైన ముక్కోటి దేవతలు సువృష్టిని, శాంతిని చేకూర్చాలని పురాణోక్తి. దోపు ఉత్సవ ప్రత్యేకత భగవసేవ కన్నా భాగవత తది ఆరాధన మిన్న అని తలచిన తిరుమంగళయార్ అను పరమ భక్తులు తన సర్వస్వమును, రాజ్యం ను వెచ్చించి కది ఆరాధన నిర్వహించారు. సంపద సరిపడక సర్వాన్లంకరణ భూషితులైన అమ్మవారి ఆవరణములను దొంగిలించుటకు ప్రయత్నించి, అమ్మవారి పాదమెట్టలను నోటితో సూచించగా జ్ఞానం కలిగి భగవత్ భక్తిలో కడతేరిన వృత్తాంతం ఈ తోపు ఉత్సవం లో వివరించెదరు....

# నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలు






**నంద్యాల జిల్లా బ్యూరో మధు బనగానపల్లె ఫిబ్రవరి 27 (అఖండ భూమి) :** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం వార్షికోత్సవ వేడుకలు గణంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా బనగానపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి వి కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అతను మాట్లాడుతూ ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలి తల్లి దండ్రులు ఎలా ప్రవర్తిస్తే పిల్లలు అలాగే ప్రవర్తిస్తారు. ముఖ్యంగా పిల్లలకు దైవ భక్తి , దేశ భక్తి గురించి మంచి అలవాట్లు నేర్పించాలి. పిల్లల హృదయాలు ఒక తెల్ల కాగితం లాంటిది దానిపై ఇంకు చల్లితే కాగితం పనికి రాకుండా పోతుంది. అలాగే ఆ పేపర్ పైన అక్షరాభ్యాసం చేస్తే ఎలా ఉంటుందో అలా పిల్లలను తీర్చి దిద్దలి. ఉపాధ్యాయులు పిల్లలకు మంచిగా చదువు చెప్పి మంచి అలవాట్లు నేర్పించాలి అని ప్రసంగించారు. అలాగే పిల్లలు సైన్స్ విషన్ కార్యక్రమం లో భాగంగా ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టమ్, ప్లాస్టిక్ రహిత కాలుష్యం వివిధ రకాల సిస్టమ్ గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జీ సూర్యనారాయణ రెడ్డి, శేషసేయన రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు ఏం శ్రీనివాసులు, పి ఆర్ కిరణ్ కుమార్ రెడ్డి,చైర్మెన్ పి బి సీలమన్న ,రిటైడ్ టీచర్ బాల కుళాయి, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బనగానపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులతో వెట్టిచాకిరి





**నంద్యాల జిల్లా బనగానపల్లె (అఖండ భూమి)( 27 ఫిబ్రవరి) న్యూస్:** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం లో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో 25-26 సంవత్సరానికి గాను మద్దతు ధరకు సేనగలు 5875 రూ ,కందులు 8000 రూ లకు కొనుగోలు చేస్తున్నారు. కానీ అక్కడి సిబ్బంది రైతులతో మాట్లాడే తీరు సరిగా లేదు. రైతులను మభ్యపెట్టి తమ సొంత పనులు చేయించుకుంటున్నారు . వారి పనులు చేసిన వారికి టోకెన్స్ ముందు ఇస్తూ రైతులను అవకతవకలు చేస్తున్నారు. శెనగలు విక్రయనికి వచ్చిన రైతులతో సిబ్బంది ప్రవర్తించవలచిన తీరు బాగోలేదు. మార్కెట్ యార్డ్ సిబ్బంది కింద పనులు చేయటానిక వచ్చామా లేదా మేము పండించిన పంటను అమ్ముకోవడానికి వచ్చామా అని రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ సిబ్బంది పైన మండి పడుతున్నారు .

# మహిళా ఉద్యోగులకు ఆట పోటీలు




**భువనగిరి ఫిబ్రవరి 27. (అఖండభూమి న్యూస్):** మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహిళా ఉద్యోగులకు పాటల పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారికి ధనుంజయులు, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ అధ్యక్షులు మందటి ఉపేందర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారంనాడు జిల్లా యువజన క్రీడల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 18 రకాల ఫన్నీ గేమ్స్ ప్రణాళికను వివిధ జిల్లా మహిళా అధికారుల సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ పోటీలు మార్చి 5 నుండి 7 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలలో 40 ఏళ్లు పైబడిన వారికి కొన్ని కోట్, మ్యూజికల్ చేర్, చెస్, క్యారమ్స్, స్పీడ్ వాక్, స్క్రిప్పింగ్ రైస్, లెమన్ అండ్ స్పూన్, షటిల్ బ్యాట్మెంటన్, 40 సంవత్సరాల లోపు వారికి టెన్ని కోట్, మ్యూజికల్ చైర్, క్యారం, స్పీడ్ వాక్, నిద్రలే అండ్ ట్రీడ్, స్కిప్పింగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, షటిల్ బ్యాట్మింట నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ జి కార్యదర్శి దశరథ్ రెడ్డి, పిడి రఘువీర్ సింగ్, సంగీత, శైలజ, శ్రీకాంత్, యువజన సంఘాల నాయకులు కిరణ్, కార్యాలయ సిబ్బంది మురళి, రేఖ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు....

# లో కార్బ్ డైట్‌ను పాటించడం ఆరోగ్యకరమేనా..? వైద్యులు ఏమంటున్నారు..?



ప్రస్తుత కాలంలో ఆరోగ్యం మీద స్పృహ రావడంతో చాలా మంది కార్బొహైడ్రేట్లను తీసుకోవడం తగ్గించారని చెప్పవచ్చు. తక్కువ కార్బ్ లేదా నో కార్బ్ డైట్ లను పాటిస్తున్నారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు, వ్యాయామాలు చేసే వారు ఇటువంటి డైట్ పద్ధతులను ఎక్కువగా అనుసరిస్తున్నారు. తక్కువ కార్బొహైడ్రేట్ లను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. కార్బొహైడ్రేట్ లను తక్కువగా తీసుకోవడం వల్ల ఫలితాలు ఉన్నప్పటికీ దీనిని సరైన పద్ధతిలో సమతుల్యంగా పాటించకపోతే ప్రమాదాలు వచ్చే అవకాశం కూడా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక తక్కువ కార్బ్ ఆహారం తీసుకోవడం వల్ల గుండెకు మేలు కలుగుతుందా.. లేదా.. అలాగే తక్కువ కార్బ్ డైట్ ను పాటించడం వల్ల కలిగే లాభాలు, నష్టాల గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం. గుండె సమస్యలు వచ్చే అవకాశం మొక్కల ఆధారిత ఆహారాలు, తృణ ధాన్యాలు, అసంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉండే ఆహారాలు, తక్కువ కార్బ్ లను తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని వైద్యులు పరిశోధనల ద్వారా వెల్లడించారు. గుండె ధమనుల్లో ప్లేక్ కొవ్వు నిల్వలు పేరుకుపోయి గుండె కండరాలకు ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తాన్ని సరఫరా చేయకుండా ఆపేయడం వల్ల కరోనరీ హార్ట్ డిసీజ్ వస్తుంది. గుండెకు ఆకస్మాత్తుగా రక్తప్రసరణ ఆగిపోవడం వల్ల ఛాతి నొప్పి, గుండెపోటు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. శుద్ధి చేసిన కార్బొహైడ్రేట్స్, జంతుఆధారిత కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక ఆహారంలో తక్కువ కార్బొహైడ్రేట్లను తీసుకునే ప్రయత్నం చేయాలి. తక్కువ కార్బ్ లేదా నో కార్బ్ డైట్స్ గుండె ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ భారతీయ భోజనం అధిక కార్బొహైడ్రేట్స్ కు ప్రసిద్ధి చెందింది. అన్నం, చపాతీ వంటివి లేకుండా భోజనం ఉండనే ఉండదు. బలహీనంగా ఉన్నట్లు అనిపిస్తుంది బరువు తగ్గాలనుకునే వారు చేసే తక్కువ కార్బ్ లేదా నో కార్బ్ డైట్స్ స్థిరంగా ఉండవని చెప్పవచ్చు. కార్బొహైడ్రేట్స్ తీసుకోవడం తగ్గించడం వల్ల భోజనం బోరింగ్ గా ఉండడంతో పాటు ఈ డైట్స్ ను దీర్ఘకాలం పాటు పాటించడం చాలా కష్టతరంగా ఉంటుందని చెప్పవచ్చు. ఇది అలసట, తలనొప్పి, మానసిక స్థితిలో మార్పులు రావడం, జీర్ణ సమస్యలను కలిగిస్తుందని వైద్యులు చెబుతున్నారు. కార్బొహైడ్రేట్స్ ను తీసుకోవడం తగ్గించడం వల్ల వ్యాయామం లేదా రోజువారి కార్యకలాపాల సమయంలో కూడా బలహీనంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఈ డైట్స్ ను పాటించడం వల్ల బరువు తగ్గినప్పటికీ వీటిని దీర్ఘకాలం పాటు పాటించడం చాలా కష్టమని చెప్పవచ్చు. ఆరోగ్యకరమైన కార్బొహైడ్రేట్స్ ను తక్కువ మొత్తంలో తీసుకుంటూ, ప్రోటీన్, కొవ్వులు ఉండే సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం వల్ల శక్తి లభించడంతో పాటు మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. లాభాలు ఉన్నప్పటికీ ఇక తక్కువ కార్బ్ లేదా నో కార్బ్ డైట్స్ చేయడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. శరీరం చక్కెరకు బదులు కొవ్వును కరిగిస్తుంది. దీంతో సులభంగా బరువు తగ్గవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అయితే ఈ డైట్స్ ను పాటించడం వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం, అలసట, తలనొప్పి, తలతిరగడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. దీర్ఘకాలం పాటు ఈ డైట్స్ ను పాటించడం వల్ల పోషక లోపం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా మారడంతో పాటు గుండె జబ్బులు వచ్చే అవకాశం కూడా ఉంది. తక్కువ కార్బ్ లేదా నో కార్బ్ డైట్స్ మంచివే అయినప్పటికీ వీటిని దీర్ఘకాలం పాటు పాటించడం కష్టం కనుక ఆరోగ్యకరమైన కార్బొహైడ్రేట్స్ తో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.